S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 342 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 26 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

## స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూను మారుద్దాం

మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే

**తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు**

- ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
- నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
- నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
- యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
- ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సీఎం రేవంత్




"తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.."

**హైదరాబాద్, ఆగస్ట్ 25:** రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కో దండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నా రు. సోమవారం ఉస్మానియా

మిగతా 2 లో



## కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

- సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
- బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

02


## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం



కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు

రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల

03



## రూ. 25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ

ప్రతి మండలానికి ఒక జన ఔషధి.. బీసీ యువతకు ఉపాధి

- వైద్య రంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక
- కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం
- యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు.. యూనివర్సిటీ ఏర్పాటు యోచన

**అమరావతి:** ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళా శాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించిన ముఖ్యమం త్రి, అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉ న్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు


మిగతా 5 లో



## సంక్షేమ విద్యార్థులకు సర్కారు అండ

ప్రతిభ చాటిన విద్యార్థులకు లక్ష చెక్కు

5



## కొత్త సీఎస్ ఎవరు?

"ప్రస్తుతమున్న సీఎస్‌ను కొనసాగిస్తారా? లేక మరేవరికైనా అవకాశం కల్పిస్తారా? అన్నది ఇప్పుడు సెక్రటేరియట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30న ముగిస్తోంది. అయితే టాప్ ఐఏఎస్‌లలో తీవ్రమైన పోటీ ఉంది."

- 30న ముగియనున్న ప్రస్తుత సీఎస్ పదవీకాలం
- పదవి కాలం పొడిగిస్తారని ఊహాగానాలు
- పోస్టు కోసం పలువురు ఐఏఎస్‌ల ప్రయత్నాలు!
- ఎవరన్నది సెక్రటేరియట్‌వర్గాల్లో హాట్‌టాపిక్

8



## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం

.. వివరాలు 2లో



## భారీ వర్షాలకు తావి నదికి వరదలు

పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్

.. వివరాలు 4లో

## మోసం చేయడంలో ఇద్దరూ ఒక్కటే!

- ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ, రేవంత్
- పెద్ద మోదీ, చిన్న మోదీ అంటూ ఎద్దేవా
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యో గాలు ఇస్తానని ప్రధాని మోదీ, తె లంగాణలో రెండు లక్షల ఉ ద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరు ద్యోగులను మోసం చేశారని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరో సా కింద 15 వేలు ఇస్తామని రేవం త్ చెప్పి మాట తప్పారని విమర్శిం చారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేద ని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.

మిగతా 2 లో




# దర్యాప్తునకు సహకరించండి

## ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

# గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్ట్ 25:** దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

# ఏసీబీకి చిక్కిన వ్యవసాయాధికారి

## రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 25 :** కొత్తగూడెం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీకి అడ్డంగా దొరికారు. లక్ష్మీదేవి పల్లి మండలం బంగారు చిలక గ్రామంలోని ఫర్టిలైజర్ షాప్ యజమాని నుంచి యూరియా అమ్మకాల కోసం షోకాజ్ నోటీసు ఇచ్చి దాన్ని ఉపసంహరించుకునేందుకు రూ. 50 వేల లంచం డిమాండ్ చేయగా... రూ. 25వేలు తన కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీడి ఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏసీబీ డీఎస్పీ వై రమేష్ .. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడీఏ నరసింహారావు ఫెర్టిలైజర్ షాపు యజమాని వద్ద 25 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లక్ష్మిదేవిపల్లి మండలంలోని బంగారు చెలక గ్రామంలో యూరియా అమ్మకాలు చేస్తున్న ఫెర్టిలైజర్ షాప్ దగ్గరకు ఏడిఏ నరసింహారావు వెళ్లారు. షాపు వారిని సంబంధిత కాగితాలు తీసుకొని ఏడీఏ ఆఫీస్ కు రావలసిందిగా ఆదేశించారు. షాపు ఓనరు కాగితాలు తీసుకొని అగ్రికల్చర్ ఆఫీస్ కు రాగా మీ దగ్గర ఫార్మ్ లేదని, ఇన్ వాయిస్ ప్రాపర్ గా లేదని రూ. 50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లంచం ఇచ్చుకోలేమని బతిమిలాడినప్పటికీ ఇవ్వకపోతే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని బెదిరించడంతో ఏసీబీని ఆశ్రయించాడు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

## యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూ ట్యూబర్ సమే రైనాతో పాటు ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ మనోభావాలను దెబ్బతీ యడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగుల సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఓయూను మారుద్దాం

మొదటి పేజీ తరువాయి



యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా.. పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు వర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలప నివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్‌పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం

## సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు

### బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీ-నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం

## సమాచారశాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక



**హైదరాబాద్,ఆగస్ట్25 :** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమీషనర్ సిహెచ్ ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# సిఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

**హైదరాబాద్,ఆగస్ట్25:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిసారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి-2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్‌హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేయండలో ఇద్దరూ ఒక్కటే!

మొదటి పేజీ తరువాయి



బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్టానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టుబడులు, పరిశ్రమలు, విభజన హామీలు అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్ల బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టుకున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

- నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
- సీఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ– పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ–కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు–కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు– తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.



## యూరియ కోసం పడిగాపులు

**నల్గొండ, ఆగస్ట్ 25:** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. గత పక్షం రోజులుగా ఇదే పరిస్తితి ఉంది. దీంతో రైతులు మండిపడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. మరోవైపు సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.

## యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

**కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు**

**రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్ట్25 :** తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు– ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు– బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర–కై–నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

**రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం ● పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు**



**కరీంనగర్,ఆగస్ట్25:** రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్‌లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్‌పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్‌కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు– తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

**మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు**

**హైదరాబాద్,ఆగస్ట్25 :** అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు– చేసుకున్నట్లు– పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్రమంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.




## ఢిల్లీ చేరుకున్న సీఎం, మంత్రులు

**బీసీ బిల్లుపై న్యాయ కోవిదులతో చర్చ**

**రాహుల్ ర్యాలీలో పాల్గొనేందుకు నేడు బీహార్‌కు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం మల్లు భట్టి క్రమార్క, పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరులు ఢిల్లీ చేరుకున్నారు. బిసి బిల్లుపై న్యాయ కోవిదుల తో చర్చించనున్నారు. అలాగే సీనియర్ లాయర్, ఎంపి అభిషేక్ సింఘ్వీ, జస్టిస్ సుదర్శన్ రెడ్డిలతో చర్చిస్తారు. అలాగే మంగళవారం బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ర్యాలీలో సిఎం తదితర మంత్రులు పాల్గొంటారు. ఇకపోతే వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసులో ఇంప్లీడ్ కానుందని సమాచారం. రాష్ట్రపతి గవర్నర్‌కు పంపిన బిల్లుల ఆమోదంపై రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఆరు నెలల క్రితం బీసీలకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. దానిని గవర్నర్ కు పంపగా.. ఆయన కేంద్ర హోంశాఖ ద్వారా రాష్ట్రపతికి పంపారు. తమిళనాడు, కేరళ కేసుల్లో తెలంగాణ కూడా ఇంప్లీడ్ కావాలని బావిస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టుద్వారా కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించనుంది. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. న్యాయ నిపుణులతో చర్చించనున్నట్టు– తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఎంపిక చేసిన మంత్రి వర్గ ఉపసంఘం సభ్యులు మల్లు భట్టి విక్రమార్క. ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఢిల్లీ వెళ్లారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ఈ మంత్రులకు పర్సనల్ గా కాల్ చేసి ఢిల్లీకి రావాలని కోరారు. దీంతో వరంగల్ పర్యటనలో ఉన్న సీతక్క, కరీంనగర్ పాదయాత్రలో ఉన్న పొన్నం ప్రభాకర్ సహా మిగిలిన మంత్రులు హుటాహుటిన ఢిల్లీ బయల్దేరివెళ్లారు. అక్కడ న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేరళ, తమిళనాడు కేసులో ఇంప్లీడ్ కానున్నారు. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఏర్పాట్లు– పూర్తి చేసింది. 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ సూచన మేరకు కులగణన నిర్వహించి బీసీల లెక్క తేల్చింది. ఈ మేరకు 42??? రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని ఎలాగైనా అమల చేయాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాయడంతోపాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం నిర్వహించింది. పార్లమెంటులో నిరసన వ్యక్తం చేసింది. రాష్ట్రపతిని కలిసి నేరుగా విజ్ఞప్తి చేసేందుకు ప్రయత్నించగా అపాయింట్ మెంట్ దొరకలేదు. వీలైనంత త్వరగా బీసీ రిజర్వేషన్లను కొలిక్కి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

## విఠల్ బాయ్ పటేల్ వారసత్వాన్ని కొనసాగించాలి

**గడ్డం ప్రసాద్ కుమార్**

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 25 :** మొదటి స్పీకర్ విఠల్ బాయ్ పటేల్ వారసత్వాన్ని కొనసాగించాలని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. 1925లో భారతదేశ సెంట్రల్ లేజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా ఎన్నికైన మొదటి భారతీయుడు విఠల్ బాయి పటేల్ సంస్మరణ సందర్భంగా ఢిల్లీ అసెంబ్లీలో జరుగుతున్న రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశ లేజిస్లేటివ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేరు విఠల్ బాయి పటేల్ అని అన్నారు. గుజరాత్ లోని నడియాడ్ లో1873 లో జన్మించిన విఠల్ బాయి పటేల్ గారు న్యాయవాద వృత్తిలో కొనసాగి, తదుపరి భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. విఠల్ బాయి స్పీకర్ గా ఉన్నప్పుడే 1929 లో భగత్ సింగ్, భటెకేశ్వర్ దత్ వలస పాలనను వ్యతిరేఖిస్తూ సెంట్రల్ అసెంబ్లీలో బాంబులు విసిరిన సంఘటన జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో చైర్ లో ఉన్న విఠల్ బాయి పటేల్, సభ్యులు ఆందోళనకు గురవ్వకుండా సమయస్ఫూర్తిగా వ్యవహరించారన్నారు. తన నిర్ణయాలను తెలియజేయడంలో విఠల్ బాయి పటేల్ నిక్కచ్చిగా వ్యవహరించేవారని, ప్రపంచ దేశాల నాయకులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు మద్దతుగా బోస్–పటేల్ మేనిఫెస్టోను ధైర్యంగా ఆవిష్కరించారన్నారు. రాష్ట్రాల శాసన సభాపతులగా విఠల్ బాయి పటేల్ ఘనమైన వారసత్వాన్ని, విలువలను మనం కొనసాగించాలని, విఠల్ బాయిని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రజస్వామ్య పద్ధతిలో ప్రజల సంక్షమానికి అనుగుణంగా పనిచేస్తున్నదన్నారు. అధికార పక్షంతో పాటుగా ప్రతిపక్షాల సభ్యులు కూడా స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తున్నామని, విఠల్ బాయికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి బాటలో మనమందరం పునరంకితం అవ్వాలని కోరుకుంటున్నాన్నారు.




## పురోహితుడికి సైబర్‌నేరగాళ్ల కుచ్చుటోపీ

**పూజల పేరిట రూ.6లక్షలు మాయం**



**హైదరాబాద్, ఆగస్ట్ 25:** సైబర్ నేరాలపై ఎంత అవగాహన కల్పిస్తున్న ఎవరో ఒకరు ఆ ఉచ్చులో చిక్కుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్‌కి సంబంధించిన వివరాలను వెల్లడించవద్దని పదే పదే చెబుతున్నా.. ఆ మాట పెడచెవిన పెట్టి సైబర్ నేరగాళ్ల కాటుకు బలి అవుతున్నారు. తాజాగా నగరానికి చెందిన ఓ పురోహితుడికి సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. పాతబస్తీ పురానాపూల్‌కి చెందిన పురోహితుడిని పూజ పేరుతో కేటుగాళ్లు రూ.6 లక్షలు కాజేశారు. సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి కాల్ చేస్తున్నామని.. కల్నల్ సర్ ఆరోగ్యం బాగోలేదని చెప్పారు. 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని నమ్మబలికారు. అడ్వాన్స్ కింద మూడు లక్షలు చెల్లిస్తామని కూడా చెప్పారు. తొలుత రూ.10 పంపి.. ఆ తర్వాత వీడియో కాల్ చేసి మిగితా డబ్బు పంపిస్తామని కార్డు, పిన్ వివరాలు తెలుసుకున్నారు. దాంతో విడతల వారిగా రూ.5.99 లక్షలు నేరగాళ్లుకాజేశారు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు 1930కు కాల్ చేసి జరిగింది చెప్పాడు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సంపాదకీయం





# ఆర్థిక దివాళాపై ఎన్నాళ్లీ మౌనం!

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడం ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో రూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీ వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా.. ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ధి పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

- విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా
- అనారోగ్య కారణాలతో ఆయన రాజీనామా చేశారు
- దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# ఫుడ్ ప్యాకెట్లపై ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్మకాలు

## తెలుగువారు సహా 12 మందికి రెండేళ్ల జైలు

## శిక్షపడ్డవారిలో నిజామబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు



**నిజామాబాద్, ఆగస్ట్ 25:** బ్రెహెయిన్‌లో కాలం చెల్లిన ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై తెలుగువారితో సహా 12 మంది ప్రవాసీయులకు రెండేళ్ల జైలు శిక్ష పడింది. అలాగే దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించారు. ఆహార భద్రతా ప్రమాణాలను గల్ఫ్ దేశాలన్ని ఖచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తాయి. అయినా కొందరు వ్యాపారస్థులు అక్రమాలకు పాల్పడుతుంటారు. ఆ అక్రమాలు వెలుగులోకి వచ్చినపుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. అరబ్బు దేశానికి పని చేయడానికి వచ్చిన ఓ పంజాబ్ యువకుడు తను పని చేస్తున్న సంస్థలోని లొసుగులపై ఫిర్యాదు చేశాడు. దాంతో తెలుగువారితో సహా మరో 19 మంది జైలు పాలయ్యారు. బ్రెహెయిన్‌లోని ఒక ప్రముఖ ఆహార సామాగ్రి సరఫరా సంస్థలో పని చేస్తున్న తెలుగు వారితో సహా మొత్తం 19 మంది భారతీయులు ఫుడ్ ప్యాకెట్లపై గడువు తేదీలను మార్చిన నేరంపై రెండేళ్ల జైలు శిక్షను అనుభవించనున్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారున్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన ఒక్కొకరు చొప్పున మొత్తం అయిదుగురు తెలంగాణ ప్రవాసీయులకు బ్రెహెయిన్ హైకోర్టు రెండేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఒక యువకుడు కొద్ది కాలం క్రితం బ్రెహెయిన్ లోని సదరు ఆహార సంస్థలో కార్మికుడిగా పని చేయడానికి వచ్చాడు. అయితే తాను ఆశించిన పని లభించకపోవడంతో ఆగ్రహం పెంచుకున్నాడు. ఆహార గిడ్డంగిలో ఆహార ప్యాకెట్లపై గడువు ముగింపు తేదీలను మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వీడియో రికార్డింగ్ చేసి నేరుగా బ్రెహెయిన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు, వాణిజ్య, ఆరోగ్య శాఖ అధికారులు గిడ్డంగులపై దాడులు చేసి గడువు ముగిసిన 14 వేల వివిధ ఆహార ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29 మందిని అరెస్ట్ చేసారు. విచారణ అనంతరం, ఏడుగురు భారతీయులను విడుదల చేశారు. స్థానికులయిన యాజమానులతో పాటు- మొత్తం 19 మంది భారతీయులకు జైలు శిక్షలు విధించారు. హై కోర్టుకు అప్పీలుకు వెళ్లినా ఫలితం లేకపోయింది. కాగా, తమ వలన కష్టాలు ఎదుర్కొంటు-న్న భారతీయ కార్మికులకు వీలయినంతగా సహాయం చేసేందుకు సదరు సంస్థ సిద్ధమైంది. స్వదేశంలోని వీరి కుటు-ంబాలకు కూడా ప్రతి నెలా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నట్లు- సమాచారం. రెండేళ్ల జైలు శిక్ష అనంతరం ఈ కార్మికులను దేశం నుంచి బహిష్కరించాలని న్యాయస్థానం తీర్పునిచ్చింది.

# భారీ వర్షాలకు తావి నదికి వరదలు

## పాక్‌ను అప్రమత్తం చేసిన భారత్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని తావి నది ఉప్పొంగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అదే జరిగితే పాకిస్థాన్‌లో వరదలు సంభవించే ముప్పు ఉంది. దీంతో ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ పాక్ అధికారులకు దీనిపై సమాచారం ఇచ్చినట్లు ఆ దేశంలోని జియో న్యూస్, దిన్యూస్ ఇంటర్నేషనల్ వంటి మీడియాల్లో కథనాలు వచ్చాయి. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. వరదలపై దాయాదిని న్యూదిల్లీ అలర్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కొన్ని మీడియా కథనాలను ఉటంకిస్తూ ..ఇరు దేశాల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిచిపోయినప్పటికీ.. వరదలపై పాక్ ను భారత్ అప్రమత్తం చేసి మానవత్వాన్ని చాటుకుంది. అంతకుముందు ఇలాంటి సమాచారాన్ని సింధూ నది జలాల ఒప్పంద కమిషనర్ పంచుకునేవారు. ఇప్పుడు దౌత్య కార్యాలయం పాక్‌ను అప్రమత్తం చేసినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. భారత్ అందించిన సమాచారంతో పాక్ యంత్రాంగం తమ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు- తెలిపాయి. అయితే, దీనిపై భారత్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దాయాదిపై తీవ్రంగా మండిపడిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960 నుంచి ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. జూన్ 26 నుంచి ఇప్పటివరకు 780 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. మరో వెయ్యి మందికి పైగా గాయపడ్డారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీ భగ్నం

## పట్టుబడ్డ వారిలో రాజమండ్రి డిప్యూటి తహసిల్దార్



**హైదరాబాద్, ఆగస్టు 25 :** మరో రేవ్ పార్టీని ఈగల్ టీమ్.. గచ్చిబౌలి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి రేవ్ పార్టీ భగ్నం చేశారు. మాదాపూర్ డీసీపీ వినీత్ దీనికి సంబంధించి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెరట్‌లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని, అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ ఫెడ్లర్లు తేజ, విక్రమ్ తోపాటు ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్ ఉన్నారు. ట్రాన్స్‌పోర్టర్ చందన్ కూడా వీరిలో ఉన్నారని డీసీపీ చెప్పారు. నిందితుల నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, 20 గ్రాముల కొకైన్, 08 ఎక్స్టసీ పిల్స్, మూడు గ్రాముల ఎండిఎంఏ సీజ్ చేశామని డీసీపీ తెలిపారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన రాహుల్, మణిదీప్ ఇద్దరు పరారీలో ఉన్నారని డీసీపీ అన్నారు. విక్రమ్, తేజ, నీలిమ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రిలలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవాలో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. అందులో నీలిమ కూడా ఉన్నారు. పట్టుబడ్డ నిందితులు ప్రతిసారీ రేవ్ పార్టీకి రాహుల్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఈ కేసులో పట్టుబడ్డ డ్రగ్ ఫెడ్లర్ విక్రమ్.. మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు.అని డీసీపీ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు మణిదీప్ డిప్యూటీ- తహసిల్దార్‌గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరెంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్‌కు సొంత ఫాంహౌస్ ఉంది. అక్కడ కూడా రేవు పార్టీలు ఏర్పాటు చేశాడు. నీలిమకు, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు- చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది. బిజినెస్‌లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరేంజ్ చేస్తున్నారు. బెంగళూరుకు చెందిన రాహుల్ కు నైజీరియన్ మైక్ డ్రగ్స్ సప్లయ్ చేసాడు. తేజా డబ్బులు ఇస్తే చందన్ డ్రగ్స్ తీసుకు వస్తాడు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున ఈ డ్రగ్స్ తీసుకు వచ్చారు.

# రేఖాగుప్తాకు జడ్ ప్లస్ ఉపసంహారణ

## ఢిల్లీ పోలీసులకే రోణ బాధ్యతలు అప్పగింత



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25:** ఢిల్లీ ముఖ్యమంత్రికి కల్పించిన జెడ్ కేటగిరీ సీఆర్‌పీఎఫ్ సెక్యూరిటీని కేంద్రం ఉపసంహరించుకున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇకపై ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రత కల్పించనున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై దాడి చేసిన నేపథ్యంలో కేంద్రం సీఎంకు జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించింది. ముఖ్యమం త్రికీ భద్రత కల్పించాలని కేంద్ర హోమ్ శాఖ సీఆర్‌పీఎఫ్‌ను ఆదేశించింది. ఈ భద్రతను మరింత కాలం పొడిగించొచ్చన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, కేంద్రం ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ భద్రతా ఏర్పాట్లను తొలగించేందుకు నిర్ణయించింది. ఇకపై సీఎం భద్రత వ్యవహారాలను ఢిల్లీ పోలీసులు పర్యవేక్షించనున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సక్రియా రాజేశ్‌భాయ్ ఖిమ్జి ఆటోడ్రైవర్ అని, అతడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన వాడని పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తులో భాగంగా పోలీసులు.. సీఎం నివాసంలో భద్రతా లోపాలను కూడా గుర్తించారు. ఈ లోపాల కారణంగా పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను హోం మంత్రిత్వ శాఖకు పంపించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# రూ. 25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ

మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగుమం అయ్యింది. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ధి కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు. 'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.



## సంక్షేమ విద్యార్థులకు సర్కారు అండ

**అమరావతి :** వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయని చెప్పారు. ఐఐటీ-, నిట్, నీట్‌లో ప్రతిభ చూపిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీఎం చంద్రబాబును సోమవారం కలిశారు. ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా సీఎం రూ.లక్ష చెక్కుతో పాటు జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ నీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ-, నిట్, నీట్‌లో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు- సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం, జ్ఞాపిక అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీ--నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు- చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలోని అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.




## రఘురామపై కానిస్టేబుల్ కేసు

### ఉపసంహరణకు అంగీకారంతో కొట్టివేత



**న్యూఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై కానిస్టేబుల్ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను సోమవారం సుప్రీం ధర్మాసనం కొట్టివేస్తున్నట్లు తీర్పువెలువరించింది. రఘురామ, అతడి కార్యాలయ సిబ్బంది దాడి చేశారంటూ కొన్నేళ్ల కిందట కేసు వేసిన పిటిషనర్ ఫరూక్.. ఈ కేసును తాను కొనసాగించు కోదలచుకోవడం లేదంటూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అఫిడవిట్ పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జెకె మహేశ్వరి ధర్మాసనం ఈ కేసును కొట్టివేస్తున్నట్లు- తీర్పు ఇచ్చింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్‌లోని రఘురామకృష్ణరాజు నివాసం వద్ద ఎస్కే ఫరూక్ బాషా అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. ఆయన భద్రతా సిబ్బంది పిలిచి విచారించారు. ఐడీ, ఆధార్ కార్డులు చూపించమని అడగ్గా ఫరూక్ అందుకు నిరాకరించాడు. దీంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు అప్పగించి రఘురామ పీఏ ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో ఫరూక్ బాషా ఏపీ ఇం-టె-లిజెన్స్ కానిస్టేబుల్ అని తేలింది. ఆ తర్వాత విధి నిర్వహణలో ఉన్న తనపై నలుగురు వ్యక్తులు దాడి చేశారంటూ.. ఎంపీ రఘురామ కృష్ణరాజుతోపాటు- మరో నలుగురిపై ఫరూక్ బాషా కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనతో పాటు- తన కుమారుడు, మరో ఇద్దరిపై నమోదైన కేసును క్వాష్ చేయాలని రఘురామ హైకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 12 జూలై 2022న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఎంపీగా ఉన్నానని, అప్పటి సీఎం వైఎస్ జగన్‌తో ఘర్షణలు ఉన్న కారణంగా వై కేటగిరీ భద్రత ఉండేదన.. అందుకే అనుమానాస్పదంగా తిరుగాడుతున్న వ్యక్తిని సందేహంతో ప్రశ్నిస్తే ఇదంతా జరిగిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అదీగాక, ఇటీవల ఫరూక్ సైతం ఏపీకి, హైదరాబాద్ కు 400 కిలోమీటర్ల దూరం ఉన్న కారణంగా పిటిషన్ ఉపసంహరించుకోవాలని ముందుకొచ్చిన నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కేసును కొట్టివేసింది.

## లేడీడాన్ అరుణ ఫోన్‌లో గుట్టు

### రట్టు చేసేందుకు పోలీసుల యత్నం



**నెల్లూరు :** జిల్లాకు చెందిన లేడీ డాన్ అరుణ నుంచి స్వాధీనం చేసుకన్న ఫోన్లు ద్వారా మరింత గట్టు రట్టు అయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఎవరి గుట్టు ఎప్పుడు బయట పడుతుందనేది టెన్షన్‌లో వారంతా ఉన్నట్లు చర్చ అయితే సాగుతోంది. మరోవైపు అరుణ అరెస్ట్ కావడంతో.. ఆమె చేసిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే అమె వల్ల బాధితులుగా మారిన వారు.. పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఆ క్రమంలో అరుణపై నెల్లూరు జిల్లాలోని కోవూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అరుణ అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. కారు డిక్కీలో దాక్కుని పారిపోతున్న ఆమెను అద్దంకి వద్ద పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయమూర్తి 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. ఆమె ఫోన్లలో కొంత మంది ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆడియో వీడియో రికార్డులతోపాటు- వందల కొద్ది ఫొటోలు ఉండి ఉంటాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహించిన ఐపీఎస్ అధికారితో ఉన్న ఫొటోలు, వీడియోలు ఆ ఫోన్‌లోనే ఉన్నట్లు- వారు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కస్టడీకి తీసుకున్నప్పుడు ఆమెతోనే ఈ ఫోన్లను తెరిపించి.. వాటిలోని సమాచారాన్ని వెలికి తీయాలని పోలీసులు భావిస్తున్నారు. అందుకు కోర్టు అనుమతి తీసుకుని.. వాటిని ఆమె సమక్షంలోనే తెరిపించాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆమెతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన వారిలో అలజడి ప్రారంభమైనట్లు- తెలుస్తోంది. అదీకాక.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఫోన్లలో మాట్లాడినప్పుడు.. వారి వాయిస్ రికార్డు చేయడంతోపాటు- వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీసుకోవడం ఆమెకు అలవాటని అరుణ సన్నిహితులు చెబుతున్నారు. అయితే గతంలో ఇలా తీసిన వీడియో, ఆడియోల ద్వారా పలువురిపై ఉన్నతాధికారులకు ఆమె ఫిర్యాదు చేసినట్లు- ఒక చర్చ సైతం ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కొనసాగుతోంది. అంతేకాకుండా.. అరుణకు వెన్నుదన్నుగా నిలిచిందెవరు? ఆమె ఎవరెవర్ని బెదిరించింది? తదితర అంశాల గుట్టు- తేల్చేందుకు పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఆ క్రమంలో గత రెండేళ్లకు సంబంధించిన ఆమె కాల్ డీ-టె-యిల్‌ను తెప్పించి విశ్లేషించారు. అందులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు- తెలిస్తోంది. ఆ క్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఒక ప్రముఖుడితో ఆమె తరచూగా సంభాషణలు జరిపినట్లు- పోలీసులు గుర్తించారు. అతడు కారణంగానే శ్రీకాంత్ జైలు నుంచి పేరోల్‌పై విడుదలైనట్లు- పోలీసులు కనుగొన్నారు.



## చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు

### రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన నాదెండ్ల

### చౌకబియ్యం దుర్వినయోగం అరికడతామన్న మంత్రి

**విజయవాడ :** ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని మంత్రి నాదెండంల మనోహర్ సోమవారం ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం అని అన్నారు. కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం. భవిష్యత్తులో రేషన్ దుకాణాల ద్వారా గోధుమలూ అందజేస్తాం. డీలర్ల వద్ద ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునికీకరిస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 29,797 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రజల అవసరాల దృష్ట్యా వీటి సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సబ్ డిపోల ఏర్పాటు-కు కార్యాచరణ తయారు చేస్తున్నాం అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ఎరువుల కొరత లేదు

### పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం

### అధికారులతో సమీక్షించిన మంత్రులు

### ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నామన్న అచ్చన్న



**అమరావతి :** రాష్ట్రంలోని రైతులకు ఎరువుల కొరత ఉండదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అంచనా వేశామని, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని వివరించారు. యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎస్ఎస్‌పీ, కాంప్లెక్స్ కలిపి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని వెల్లడించారు. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం (ఈ।షసశ ఏ÷ఎష) ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని వివరించారు. ఆగస్టులో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ద్వారా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు.

మధ్యవర్తులు అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నల్లబియ్యం, అరటి, చెరకు వంటి ప్రత్యేక పంటలకు ఎరువుల సరఫరా కోసం ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మరోవైపు.. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి భరత్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, గుమ్మనూరు జయరామ్, అమిలీనేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో యూరియా కొరతపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం ప్రభుత్వం అనంతపురం జిల్లాకు 5000 టన్నులు ఎక్కువగా మంజూరు చేసిందని స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ప్రతిపాదనలను ఎందుకు పంపించారని ఫైర్ అయ్యారు. సాగు విస్తీర్ణం తగ్గినా ఎందుకు యూరియా కొరత వస్తోందని నిలదీశారు. తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. యూరియా పక్కదారి పట్టిందనే ఆరోపణల్లో వాస్తవం ఎంత అని ప్రశ్నించారు. సొసైటీ-ల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

## పర్యాటకంగా కోనసీమ అభివృద్ధికి కృషి



**అమలాపురం :** పర్యాటకంగా కోనసీమ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరముందని బిజెప రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఇక్కడ వనరులు ఉన్నాయని, గత ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు అభివృద్ధి విషయంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. అమలాపురంలో చాయ్ పే చర్చ, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. కేరళ తరహాలో కోనసీమ ప్రాంతంలో అభివృద్ధి జరిగేలా ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తుంది. కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం దురదృష్టకరం. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలో రైల్వే లైన్‌కు సర్వే జరిగింది. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటు-ంది. -టె-ంపుల్ టూరిజం అభివృద్ధి చేసే అంశంపై దేవాదాయశాఖ దృష్టిపెట్టాల్సిన అవసరముంది. మనం ఆత్మనిర్భర్ భారత్ దిశగా అడుగులు వేయాలి. స్వదేశీ వస్తువుల కొనుగోలు పెరగాలి. ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటు-ంది. సీఎం చంద్రబాబు ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ అన్నారు.

# కీర్తిశేషులు చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

శివంపేట్ ఆగస్టు 24 (సమయం న్యూస్ )



మెదక్ జిల్లా మం డలం. గ్రా కొడి పల్లిలో కామ్రేడ్ నాయ కులు చిలు ముల సువా సిని రెడ్డి చిలుముల శేష సాయి రెడ్డి వారి తండ్రి కీర్తి శేషులు చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సంద ర్భం గా ఘన నివాళులు అర్పించడం జరి గిం ది. ... అలాగే కొడిపల్లిలో భవన కార్మి కులకు బోర్ వేయిం చడం జరిగిం ది.. చిల్పి చేడ్ మండల్ గౌతా పూర్ గ్రామంలో ప్రభు త్వ పా ఠశాలకు చిరస్థా యిగా ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చే యడం జరి గింది .కీర్తి శేషులు కిష న్ రెడ్డి జ్ఞా పకా ర్థం చి రస్థాయిగా ఉండే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , వైయస్సార్సీపి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్ బండారి నగేష్. పెద్ద నరసన్న. బండారి సాయి కిరణ్. కుమ్మరి నాగరాజు. పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది... తదితరులు పెద్దలు పాల్గొన్నారు....

# 108 వాహనంలో ప్రసవం చేసిన సిబ్బంది





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:**..వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం. చౌటపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ. గౌరారపు ప్రభ 25 సంవత్సరాలు. 108కు ఫోన్ చేయగా సిబ్బంది ఆ మహిళను వరంగల్ సికేఎం కు తరలిస్తుండగా మార్గం మధ్యలో నక్కలపల్లి గ్రామం సమీపంలో ఆ మహిళ నొప్పులు భరించలేని సమయంలో 108 పైలెట్ మార్త రమేష్. ఈఎంటి శ్యాంసుందర్. ఆ మహిళకు 108 వాహనంలోనే తెల్లవారుజామున 2-25am ప్రసవం చేశారు. తల్లి బిడ్డ క్షేమం అనంతరం వారిని వరంగల్ సికేం హాస్పిటల్ కు తరలించారు

# ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పలు నేరాలపై అవగాహన కార్యక్రమాలు




**పరిగి, ఆగస్టు 24(సమయం న్యూస్):** ఎస్పీ నారాయణ రెడ్డి మరియు పరిగి డి ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధి లోని సంకల్ప విద్య విథం స్కూల్ లో, పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు సమక్షంలో పలు నేరాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మహిళ పై జరుగుతున్న నేరాలు.

నిర్భయ చట్టం,100 డయల్, "షీ" టీమ్ నం -181, బాల్య వివాహాలు లాంటి వాటిపైన విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ మరియు అద్యాపక బృందం, విద్యార్థినిలు, మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో బీఆర్ఎస్ జెండా ఎగరాలని కేటీఆర్ పిలుపు.

**- బీఆర్ఎస్‌లోకి డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి**



**కామారెడ్డి, ఆగస్టు 25(సమయం న్యూస్):** మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కామారెడ్డి జిల్లా రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు.స్థానిక శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా పేరుపొందిన అంజిరెడ్డి చేరికతో పార్టీకి బలం చేకూరిందని నాయకులు పేర్కొన్నారు.

**కేటీఆర్ పిలుపు – పార్టీ బలోపేతమే లక్ష్యం**

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

బాన్సువాడ నియోజకవర్గ పరిస్థితులపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు

బీఆర్ఎస్‌లో చేరిన డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి మాట్లాడుతూ, "పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తాను. బాన్సువాడలో బీఆర్ఎస్ బలాన్ని పెంచేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.

**ప్రముఖ నాయకులు హాజరు**

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండ రైల్వే ప్రయాణికులకు ముఖ్య గమనిక.

# పోయే ట్రైన్స్ మరియు వచ్చే ట్రైన్స్అప్ మరియు డౌన్

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:**

1,పుష్పుల్ ప్యాసింజర్

2,కాకతీయ సూపర్ ఫాస్ట్ ప్యాసింజరు

3,సింగరేణి సూపర్ పోస్ట్ ప్యాసింజర్

4,గోల్కొండ ఎక్స్ప్రెస్

5,కృష్ణ ఎక్స్ప్రెస్

6,ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్

7, పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ (సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు)

8,గౌతమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ఎక్స్ప్రెస్ (ఓన్లీ సికింద్రాబాద్ నుండి కాకినాడ వరకు)

పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు మాత్రమే ఉన్నది మరియు గౌతమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, అప్ ఆల్టింగ్ లేదు ఓన్లీ డౌన్ ఆల్టింగ్ మాత్రమే ఉన్నది కావున తిరుపతి నుండి వచ్చే వారికి పద్మావతి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ మన దగ్గర ఆల్టింగ్ లేదు, కాకినాడ నుండి వచ్చే వారికి కూడా గౌతమి ఎక్స్ప్రెస్ మన దగ్గర హల్టింగ్ లేదు : ఈరోజు సాయంత్రం పోయే కృష్ణ ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ స్టేషన్కు పోదు చర్లపల్లి స్టేషన్ వరకు మాత్రమే కావున సికింద్రాబాద్ నుండి మన దగ్గరికి వచ్చారు మన దగ్గర నుండి సికింద్రాబాద్ కు పోయేవారు మరియు ఉదయం కృష్ణ ఎక్స్ప్రెస్ కు విజయవాడ వైపు పోయేవారు తప్పనిసరిగా కృష్ణ ఎక్స్ప్రెస్




లో పోయిన 15 రూపాయలు ఎక్కువ పెట్టుకుని సూపర్ఫాస్ట్ టికెట్ తీసుకొని వెళ్లండి వీలైనంతవరకు ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో నే ప్రయాణం చేయండి

నెక్కొండ రైల్వే అవేర్నెస్ ఫోరం

# కుట్టు మిషన్ శిక్షణ మరియు శిక్షణ ధ్రువీకరణ పత్రల పంపిణి






**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** తేదీ : 24/08/2025 – ఆదివారం.ఈ రోజు వరంగల్ పశ్చిమ నియొజకవర్గంలోని 63వ డివిజన్లోని జాన్ మర్కండెయ చర్చ్ లో అల్ఫా ఒమెగా హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ వారి అద్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ మరియు శిక్షణ ధ్రువీకరణ పత్రల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి గారు హజరైయ్యరు..ఈ సందర్భంగా నాయిని నీలిమ రెడ్డిగారు మాట్లాడుతు స్వయం ఉపాధి అవకాశాల కోసం మహిళలకు ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్ట్ వారిని మరియు జాన్ మార్కండెయా చర్చ్ సంఘ సభ్యులను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లవేళలా ఎమ్మెల్యే గారి సహకారం ఉంటుందని అన్నారు.అనంతరం లక్కి డ్రా నిర్వహించి విజేతలకు కుట్టు మిషన్లు బహుకరించారు.ఆ తర్వాత 47వ డివిజన్ లోని దువ్వ రేవతి రాజులు గారి సదా శ్రీ కూచిపుడి నృత్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి హజరై 32 మంది విజేతలకు బహుమతులు అందించారు.పిల్లల మానసిక ఉల్లాసానికి నృత్యం చాలా



దోహదపడుతుందని అన్నారు,పిల్లల కళను ప్రొత్సాహిస్తున్న తల్లిదండ్రులు శుభకాంక్షలు తెలియజేశారు,తీరుమల తిరుపతి దేవస్థానంలో అన్నమయ్య సాహితి కళా వికాస పరిషత్ వారు నిర్వహించిన కూచిపుడి నృత్య ప్రదర్శనలో పాల్గొని విజేతలుగ నిలవడం గర్వకారణమని అన్నారు.

ఈ కార్యక్రమంలొ స్థానిక కార్పోరేటర్ విజయశ్రీ రజాలి, డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్,మైనారిటి వైస్ చైర్మెన్ తబ్బు కాంగ్రేస్ నాయకులు MV సమత రాజు, ఇప్ప శ్రీకాంత్, తమ్మడి మానస మధు, మరియు జాన్ మారండెయ చర్చ్ సంఘ పెద్దలు డాక్టర్ రోస్ మేరి, కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన యాగంలో పోచారం,బాలరాజు



**కామారెడ్డి, ఆగస్టు 25(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజక వర్గంలో నూతనంగా నిర్మించిన దుర్కి సమీపం లో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో మంగళవారం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా మహా సుదర్శన యాగం జరిగింది.ఉదయం పుణ్యావచనంతో ప్రారంభమైన యాగంలో శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం గణపతి పూజ, కలశపూజ, కంకణధారణ, నవగ్రహ పూజలతో హెూమ కార్యక్రమాలు కొనసాగాయి. సుదర్శన యాగం అనంతరం పూర్ణాహుతి నిర్వహించి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

**ప్రత్యేక పూజలు చేసిన నాయకులు**

ఈ యాగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సుదర్శన యాగంలో కూడా పోచారం హాజరయ్యారు.బాన్సువాడ, నసురుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినిలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం





# పల్లకీ లు మోసే బోయిలు కాదు ముస్లింలు

- జెండాలు మోసే కూలీలు కూడా కాదు మైనార్టీలు
- ఓట్ల బ్యాంకు కిరాయి దారులు అంతకన్నా కాదూ
- త్యాగాలు , బలిదానాలు చేసిన నిజమైన భారతీయులు
- కాంగ్రెస్ , అవిభక్త ఏపీ చరిత్రలోనే తొలిసారిగా ముస్లింలేని మంత్రివర్గం
- గంగ జమున తహజీబ్ కు మాయని మచ్చ
- ఖమ్మం ఉమ్మడి జిల్లాలో తీరని అన్యాయం
- తొలి తెలంగాణ ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ , కాంగ్రెస్ పార్టీలో 50 సంవత్సరాల అనుభవం :మహమ్మద్ జహీర్ అలీ సొంతం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి విశేష అనుభవం అయినా ఆదరణశూన్యం



**ఖమ్మం , ఆగస్టు 25 :( సమయం న్యూస్ ) ( ఖమ్మం ):** తామ పల్లకిలు మోసే బోయిలం కాదని , తాము పార్టీల జెండాలు మోసే కూలీలము కాదనిషఫిల్లకాలం వివిధ పార్టీల ఓటు బ్యాంకుగా ఉండలేమని, తాము ఏమి కిరాయిదారులం కాదనిహొ... తాము నిజమైన భారతీయులమని , దేశ స్వాతంత్రం కోసం అందరికన్నా ఎక్కువగా త్యాగాలు బలిదానాలు సమర్పించిన వారిలో ముస్లిం మైనార్టీలుమొదటి వరస లో ఉన్నారని , అలాంటి తమకు వివిధ పార్టీలలో ప్రభుత్వాలలో సరైన ప్రాతినిధ్యం లభించడం లేదని ఇటీవల కాలంలోముస్లిం మేధావుల తో పాటు సామాన్య మైనార్టీలు కూడా భావిస్తున్నారు. సెక్యులర్ వాదం కు పేటెంట్ హక్కుదారుడుగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అనేక వేదికలపై గొంతెత్తి నినదిస్తుంటుంది. కాంగ్రెస్ తరహా లోనే ఇతర అనేక ప్రాంతీయ పార్టీలు , వామపక్ష పార్టీలు సైతం సెక్యులరిజం పై తమకే పేటెంట్ హక్కు ఉఒదన్నట్టు మాట్లాడుతుంటాయి. ఆచరణలో , సరైన సమయంలో మాత్రం చేతులు దులుపుకుంటూ ఉంటాయి. దేశం , ఉభయ తెలుగు రాష్ట్రాల సంగతి అలా ఉంచితే ... ఉమ్మడి ఖమ్మం జిల్లా చరిత్ర చూస్తే ... కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్షాలు ఆ తర్వాత ప్రాంతీయ పక్షాలను ముస్లిం మైనార్టీలు ఆదరించారు. వారి ఓట్లతోనే ఎమ్మెల్యేలు ఎంపీలుగా ఎమ్మెల్సీలుగా మారారు. పార్టీలు అధికారంలో వచ్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతున్న నేపథ్యంలో ముస్లిం మేధావులు సామాన్య మైనార్టీలు ఒక విషయం మీద చింతపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఆవిభక్త ఆంధ్రప్రదేశ్ చరిత్రలో,ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ కుమంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే తొలిసారి. 70వసంతాలు దాటిన మన స్వాతంత్ర దేశంలో చాలామంది ముస్లిం మైనార్టీలు ఇక్కడి రాజ్యాంగాన్ని , చట్టాన్ని గౌరవిస్తూ .... జీవిస్తున్నప్పటికీ అడుగడుగునా దేశభక్తిపైతరచూ ప్రశ్నలు వేస్తుంటే... సెక్యులరిస్టులు, సెక్యులర్ పార్టీలు మౌనంగా ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉన్న జిల్లాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒకటి. గత ఎన్నికల్లో ముస్లిమ్ మైనార్టీలు తమ ఓట్లను గంప గుత్తగా కాంగ్రెస్ పార్టీ కీ వేశారు.ఆ పార్టీ అభ్యర్థుల నుభారీమెజారిటి తోగెలిపించుకున్నారు. సొమ్మొకడిది సోకు మరొక్కడిది అన్నట్టుగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో వలస వచ్చిన వారికే పదవులు భరించాయి. ఎంపీగా ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా అవకాశాలు మాత్రం ఇవ్వరు. ఆఖరికి రాష్ట్ర , జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులను కూడా విదిలించరు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఏడాది దాటి మరో ఏడాదిలో ప్రవేశించినప్పటికీ మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ కి ఇంతవరకు చోటు దక్కలేదు. ఎన్నికల ముందు పార్టీలో వలస వచ్చిన నాయకులకు మాత్రం మంత్రి పదవులు వరించాయి. వారితో పాటు వచ్చిన వారికి కూడా పదవులు లభించాయి. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పార్టీని కార్యకర్తలను రక్షించుకుంటూ వచ్చిన వారికి వారితో పాటుకాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన ముస్లిం మైనార్టీలకు నిరాశ మాత్రం మిగిలింది.

### జిల్లా కాంగ్రెస్ లో జహీర్ అలీ 50 ఏళ్ళ ప్రస్థానం “

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ లో మహమ్మద్ జహీర్ అలీ 50 ఏళ్ల నుండి తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సీనియర్ అడ్వకేటుగా విధులు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఖమ్మం నుండి ఎమ్మెల్యేగా పోటీచేసిన చరిత్ర ఆయనది. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వామపక్షాలు , తెలుగు దేశం తమ ఐక్య అభ్యర్థిని నిలబెడితే.... హొరాహొరీగా జరిగిన పోరాటంలో స్వల్ప మెజార్టీతో జహీర్ అలీ ఓటమి చెందారు. జహీర్ అలీ ఆనాడు ఎన్నికలలో పెట్టిన ఖర్చు నేటి లెక్కల్లో సుమారు 40 కోట్ల వరకు ఉండటం విశేషం. జహీర్ అలీ కన్నా ముందు ముడి ఖమ్మం జిల్లా నుండి ముస్లిం మైనార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన వారిని వేళ్ళమీద లెక్కించవచ్చు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 70 కూ పైగా స్వాతంత్ర దినోత్సవాలు జరుపుకున్న నేపథ్యంలో గతంలో వెళ్లి చూస్తే ...మహమ్మద్ ఇస్మాయిల్( సుజాతనగర్ ) , కమాల్ ఖాన్ , ( ఖమ్మం బి కొత్తగూడెం ) ముజాఫరుద్దీన్ ( ఖమ్మం ) కాంగ్రెస్ పార్టీసీట్లను కేటాయించింది. ఆపై చేతులు దులుపుకుంది. పైగా అభ్యర్థులు ఆర్థికంగా తమ పోటీదారులతో పోటీ పడలేక ఓటమి చెందారు. అనంతరంసుల్తాన్ కు కాంగ్రెస్ పార్టీ సీటు ఇవ్వగా గెలవడం జరిగింది. ఆర్థికంగా సుల్తాన్ బలమైన అభ్యర్థి పైగా ఒక వామాపక్ష పార్టీ ఆయనకు అంతరంగకంగా సపోర్ట్ చేసిందని చెబుతుంటారు. అనగా ,నేడు 79వ స్వాతంత్రం జరుపుకుంటున్న వేళ్ళ గమనిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుల్తాన్ ,రజబ్ అలీ లుహామాత్రమే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. సుల్తాన్ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ కూడా ముస్లిం మైనార్టీ కి సీటు కేటాయించలేదు. ఇతర పార్టీల విషయం కూడా అంతే.హొఇక్కడ వామపక్షాలను మినహాయించాల్సిన అవసరం ఉంది. సిపిఎం , సిపిఐ నుండి రజబ్ అలీ , ఖమ్మం , సుజాతనగర్ నుండిోటీ చేశారు , గెలిచారు.ఈ సందర్భంగా జహీర్ అలీ స్పందిస్తూ ... అన్ని పార్టీలతో పాటు కాంగ్రెస్ పార్టీకి సైతం ముస్లిం మైనార్టీ ఓట్లు కావాలని పదవులలో మాత్రం కరివేపాకులా తీసీ పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో ఒక ముస్లిం మైనార్టీ కి తీసుకోవాలని , రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి నామినేట్ పోస్టులలో 12 శాతం పదవులు కేటాయించాలని , రానున్న స్థానిక సంస్థలలో సైతం 12 శాతం ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కేబినెట్ ర్యాంక్ కలిగిన కార్పొరేషన్ చైర్మన్ పోర్టులలో కనీసం ముగ్గురు ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరారు. అప్పుడే కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి అండదంటలుగా నిలిచిన తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తారని తెలిపారు. లేనిపక్షంలో మైనార్టీ ముస్లింలు ఆ పార్టీకి దూరమయ్యే ప్రమాదం ఉఒదని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పడుతుందని హెచ్చరించారు. ఫలితంగా బీ ఆర్ ఎస్ లబ్ధి పొందుతుందని పేర్కొన్నారు.

# రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు 2 లక్షల తో పేరు రిజిస్టర్ లాటరీ పద్ధతిలో ఉద్యోగులకు ఫ్లాట్ ల కేటాయింపు

**- జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్టు 25 :( సమయం న్యూస్ ) :** రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదన్నారు. గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్ లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని సూచించారు. రివర్ వ్యూ తో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు.ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ పెరుగుతుందని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్ కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు. రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి , సెప్టెంబర్ 8న జరిగే లాటరీలో పాల్గొన్నాలని , ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు.జలజ టౌన్ షిప్ లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూలి అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు.మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇలాకలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు



**హైదరాబాద్, ఆగస్టు 24(సమయం న్యూస్) :** బొంరస్ పేట్ మండలం మెట్లు కుంట, బురి తండ, మైసమ్మ గడ్డ తండా, భోజన గడ్డ తండా వాసులు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వాళ్లకు గుర్తింపు ఉంటుందని అన్నారు. వచ్చే నెల స్థానిక సంస్థ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఇందిరమ్మ పాలన చూసి ప్రజలు మోసం అయిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహ నాయక్, అంజలెయ్య, మాజీ సర్పంచ్ రవి నాయక్,అలంగాడ్, సలీం,హరి లాల్ నాయక్, శివరామకృష్ణ, దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెహ్రూ నాయక్, పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సెటిల్మెంట్ మొత్తాల చెల్లింపు చేపట్టాలి

గత నాలుగు సంవత్సరాల నుండి అంచెల వారీగా చెల్లింపు చేసుకుంటూ భారీఎత్తున పేరుకుపోయిన రిటైర్డ్ ఉద్యోగుల సెటిల్మెంట్ మొత్తాల చెల్లింపు గురించి యాజమాన్యం మరియు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీసీ జేఏసీ తరఫున అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. నిన్నగాక మొన్న యూనియన్ లకు అతీతంగా రిటైర్డ్ ఉద్యోగులు జరిపిన శాంతియుత మౌన ప్రదర్శనకు కూడా యూనియన్లు మద్దతు ఇచ్చి పాల్గొనడం జరిగింది. ఆర్టీసీ జేఏసీ విన్నపాన్ని మరియు రిటైర్డ్ ఉద్యోగుల విజ్ఞప్తిని మన్నించి వారి సమస్యలను గుర్తించి వెనువెంటనే టెర్మినల్ లీవ్ ఎన్క్యాష్మెంట్ చెల్లింపుకు ఏర్పాట్లు చేసినందుకు ఆర్టీసీ తెలంగాణా మజ్దూర్ యూనియన్ తరఫున ప్రభుత్వాధినేతలు గౌరవ ముఖ్య మంత్రి గారికి, గౌరవ రవాణా శాఖా మంత్రి గారికి ఇంకా ఆర్టీసీ ఎం డి మరియు ఆర్టీసీ యాజమాన్య అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి వారికి రావలసిన 2017 వేతన సవరణ బకాయిలు మరియు గ్రాట్యుటీ %వ్షి% పై వేతన సవరణ వ్యత్యాసాలను కూడా వెంటనే సాధ్యమైనంత తొందరగా చెల్లించే ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని అదేవిధంగా ఆర్టీసీలో యూనియన్ ల పునరుద్ధరణ కూడా చేపట్టాలని కోరుతున్నాము. ఆర్టీసీ తెలంగాణా మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి %వీ%. థామస్ రెడ్డి, ప్రెసిడెంట్ %ూా.=%.రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ %చీ%. కమలాకర్ గౌడ్, ముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య మరియు బుడిగ పుల్లయ్య విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ మోడల్ గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**హన్వాడ ఆగస్టు25( సమయం న్యూస్) :** హన్వాడ మండలం తహశీల్దార్ ప్రాంగణంలో గృహ నిర్మాణ శాఖ 5 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన ఇందిరమ్మ మోడల్ గృహం కం గృహ నిర్మాణ ఏ .ఈ.కార్యాలయం ను మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పేదలకు స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ గృహాలను నిర్మాణం చేసేందుకు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు.నూతన టెక్నాలజీ తో 5 లక్షల వ్యయంతో ఆకర్షణీయంగా మోడల్ హౌజ్ ను నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ మోడల్ హౌజ్ నిర్మాణం చేసిన గృహ నిర్మాణ పి.డి.,సిబ్బందిని ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు అభినందించారులబ్ధిదారులు గృహ నిర్మాణ అధికారులు సూచించిన మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకుని ఖర్చు అనవసర వ్యయం తగ్గించుకోవాలని సూచించారు.గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్ మాట్లాడుతూ 5 లక్షల రూ.ల వ్యయంతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తో పిల్లర్ రూఫింగ్ టెక్నాలజీ తో పర్యావరణ హితంగా రూఫ్ నిర్మాణంలో మట్టి కుండల మూత లు ఉపయోగించినట్లు తెలిపారు.మట్టి కుండల మూతలు వాడడం వలన 3 నుండి 5 డిగ్రీలు ఉష్ణోగ్రత తగ్గుతుందని,ఇండ్లు అందంగా నిర్మాణం చేసుకోవచ్చని అన్నారు.ఇందిరమ్మమోడల్ గృహం ను లబ్ధిదారులు సందర్శించి నిర్మాణం అవగాహన చేసుకోవచ్చని తెలిపారు.మోడల్ హౌజ్ ను చూసి 5 లక్షల వ్యయంతో పిల్లర్ రూఫింగ్ టెక్నాలజీ,ఇంటర్ లాకింగ్ బ్రిక్స్,రాఫ్టర్ టెక్నాలజీ తో నూతన సాంకేకితికత తో 400 గజాల లో ఇంటి నిర్మాణం 5 లక్షల వ్యయంతో ఆకర్షణీయంగా నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు.వచ్చే 10 రోజుల్లో దేవరకద్ర,నవాబ్ పేట,సి. సి.కుంట మండలం లలో శాసన సభ్యులచే మోడల్ గృహం ప్రాంభించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మోడల్ గృహం ను గృహ నిర్మాణ ఏ.ఈ కార్యాలయం గా ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఏ ఈ.కార్యాలయం తో గృహ నిర్మాణ ఏ.ఈ.అందుబాటులో ఉంటారని, ఎం.పి.డి.ఓ,తహశీల్దార్ ల సమన్వయంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఇసుక సరఫరా,ఆన్ లైన్ లో ఎదురయ్యే సమస్యలు కూడా పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లోమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎం. పి డి. ఓ యశోద,తహశీల్దార్ కిష్టా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ



**మహబూబ్ నగర్, ఆగస్టు 25 ( సమయం న్యూస్).** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకునిసోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉఒదన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిర, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కౌజు పిట్టల పెంపకం ద్వారా

# ఆదాయ మార్గాలను

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్25( సమయం న్యూస్).:**10 గుంటల స్థలం ఉన్న ప్రతి మహిళా రైతు కూరగాయలు పండించడానికి ముందుకు రావాలని, జిల్లాలో వెయ్యి మంది మహిళా రైతులను గుర్తించాలని కలెక్టర్ పిలుపు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేశాగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు. తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు. జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న శ్రీమతి మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు మరియు సిసిలు పాల్గొన్నారు.

## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్**



**హైదరాబాద్, ఆగస్టు 25:( సమయం న్యూస్).** ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడి లు కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమంలో 81 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 42, ల్యాండ్ అక్విజిషన్ విభాగానికి 10, ఇంజనీరింగ్ విభాగానికి 7, ట్యాక్స్, శానిటేషన్, అడ్మిన్ విభాగాలకు 4 చొప్పున, హౌసింగ్ విభాగానికి 3, ఫైనాన్స్, ప్రాజెక్ట్ విభాగాలకు 2 చొప్పున, యు.బి.డి, విజిలెన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులుఅందగా, ఫోన్ ఇన్ ద్వారా ఒక ఫిర్యాదు అందింది. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 51, సికింద్రాబాద్ జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్, ఖైరతాబాద్ జోన్ లలో 4 చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, గీతా రాధిక వేణు గోపాల్, మంగతాయారు, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, డిప్యూటీ సిఈ లు సంపద, పనస రెడ్డి, ి, హౌసింగ్ ఈ ఈ పి.వి రవీందర్, రాజేశ్వర్ రావు, ఎలక్ట్రిసిటీ ఈ ఈ మమత, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గాన భాను పాల్గొన్నారు.

# రాష్ట్రానికి కొత్త చీఫ్ సెక్రటరీ ఎవరు ?

**30న ముగియనున్న ప్రస్తుత సీఎస్ పదవీకాలం**

**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 25:** ప్రస్తుతమున్న సీఎస్‌ను కొనసాగిస్తారా? లేక మరేవరికైనా అవకాశం కల్పిస్తారా? అన్నది ఇప్పుడు సెక్రటేరియట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30న ముగిస్తోంది. అయితే టాప్ ఐఏఎస్‌లలో తీవ్రమైన పోటీ ఉంది. ఈ పోటీలో గెలిచేదెవరు? సీఎస్‌గా నిలిచేదెవరు? ప్రస్తుత సీఎస్ రామకృష్ణరావు ఈ ఏడాది ఏప్రిల్ 30న బాధ్యతలు తీసుకున్నారు. శాంతకుమారి తర్వాత సీఎస్‌ను తీసుకునే ఎంపిక సమయంలోనూ చాలా మంది ఆ పదవి కోసం ఆయనతో పోటీలో ఉన్నారు. శశాంక్ గోయేల్, జయేష్ రంజన్, సంజయ్ జాజు, వికాస్ రాజ్ లాంటి అధికారులు సీఎస్ రేసులో ఉన్నారు. మరో వైపు ప్రస్తుత సీఎస్‌ను కొనసాగిస్తారనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే కొన్ని సంవత్సరాలుగా ప్రధాన కార్యదర్శులలో ఎవరికీ పొడిగింపు ఇవ్వలేదనే చర్చ సెక్రటేరియట్ లో జరుగుతోంది. మాజీ సీఎస్ శాంతికుమారి మూడు సంవత్సరాలకు పైగా పనిచేసినప్పటికీ, ఆమెకు ఎటువంటి పొడిగింపు లభించలేదు. ఆమె కంటే ముందు పనిచేసిన ఎస్.కె. జోషి, ఎస్పీ సింగ్, ప్రదీప్ చంద్రకు కూడా అప్పటి ప్రభుత్వాలు పొడిగింపు చేయలేదు. ఇక సోమేష్ కుమార్ కు గత ప్రభుత్వం ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ.. హైకోర్టు ఆదేశాలతో బ్రేక్ పడింది. దీంతో సోమేశ్ కుమార్ తన పదవీకాలం చివరి దశలో ఆంధ్రప్రదేశ్‌కు మారాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. తెలంగాణ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు పొడిగింపు లభిస్తుందా? లేదా అనే దానిపై అధికార వర్గాల్లో చర్చ మొదలైంది. ఆయన గతంలో ఆర్థికశాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో పాటు ఖజానాపై ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఏం చేయాలనే అంశాలపై రామకృష్ణరావుకు అవగాహన ఉందని అధికార వర్గాలు చెబుతుంటాయి. ఈ నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని పొడిగించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే.. మరోవైపు సీఎస్ రేసులో ఉన్న ఐఏఎస్‌లే ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. రామకృష్ణ రావుకు సీఎస్ బాధ్యతలు ఇచ్చే సమయంలోనే ఆరు నెలల పాటు పొడిగింపు హామీని ప్రభుత్వ ఇచ్చినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఆ మాట మీదే రామకృష్ణరావును మరో మూడు నెలలు పొడిగిస్తారా? లేదా కొత్త వారికి అవకాశం ఇస్తారా అనే చర్చ కొనసాగుతోంది.

# వైవిధ్యమైన పంటలతో కోడంగల్ రైతు కొత్త దారులు





**కొడంగల్, ఆగస్టు 24(సమయం న్యూస్) :** కోడంగల్ మండలానికి చెందిన పర్సాపూర్ గ్రామం రైతు కోల్లెర్ నవీన్ సమగ్ర వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ ఆదర్శంగా మారుతున్నారు. వారి వ్యవసాయ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారిణి జి. తులసి, ఏఈఓలు అశ్వినీ, శ్రీపతి, ఐజాక్, రాజులతో కలిసి పరిశీలించి అభినందించారు. కుటుంబంతో కలిసి 4.5 ఎకరాల భూమిలో విభిన్న పంటల సాగు చేస్తున్న నవీన్, పొలంలో మొత్తం 13 రకాల పంటలు సాగు చేస్తున్నారు. పెసర, సెనగలు, కందులు, పల్లీలు వం-సలుగా వేయగా, నువ్వులు, బంతి, పొద్దుతిరుగుడు పంటలను ట్రాప్ క్రాప్స్‌గా, పచ్చజొన్న, కొర్ర, సామలను బోర్డర్ క్రాప్స్‌గా నాటారు. వరుసల మధ్య బెండకాయ వంటి కూరగాయలను వేసి పంటల వైవిధ్యాన్ని పెంచుతున్నారు. ఇవన్నీ పూర్తిగా సేంద్రియ పద్ధతిలో సాగు చేసి కుటుంబ అవసరాలతో పాటు అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు. అదనంగా 30 గుంటల్లో వరి సాగు చేస్తున్నారు. పశుపోషణలో భాగంగా 10 దేశీ కోళ్లు పెంచుతూ, భవిష్యత్‌లో 2 ఆవులు, 50 మేకలు పెంచే ఉద్దేశంతో హెజ్ లూసెర్న్, ఈరమనీ గడ్డి పండిస్తున్నారు. ప్రస్తుతం కార్యకలాపాలు ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, ప్రకృతి స్నేహపూర్వక సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా రాబోయే సీజన్ నాటికి కుటుంబ అవసరాలను తీరుస్తూ మంచి ఆదాయం పొందగలరనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# వనమహోత్సవం 100% పూర్తి చేయాలి

- ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం
- స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ అధికారులు
- క్షేత్రస్థాయిలోపర్యటించాలి




**సంగారెడ్డి ఆగస్టు25( సమయం న్యూస్) :** జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్‌లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హెూమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యత వహించాలని .వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు . ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హెూమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్‌గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు .జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనే పూజించుకోవాలని సూచించారు . ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోచాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఒత్తిడి నియంత్రణకు క్రీడలు అవసరం.



**జిల్లా కలెక్టర్**

**నిర్మల్ ఆగస్టు25( సమయం న్యూస్).:** నిర్మల్ కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీరాజ రాజేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న జీహెచ్ఎంసీ మేయర్





**వేములవాడ ఆగస్టు25( సమయం న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్నను సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం కళ్యాణ మండపంలో వారికి వేద పండితులు, అర్చకుల ఆశీర్వచనం గావించి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించండి

- ప్రభుత్వానికి మండల తాసిల్దార్ ల ద్వారా మెమోరాండం సమర్పణ
- ప్రభుత్వం ద్వారా రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ని వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిన్నారం, గుమ్మడిదల మండల రేషన్ డీలర్ల అసోసియేషన్



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 25,(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాయకోటి రాజు పిలుపుమేరకు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయాలని పటాన్ చెరు నియోజకవర్గంలో జిన్నారం,గుమ్మడిదల మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వి.ప్రవీణ్, టి.వీరేశం ఆధ్వర్యంలో సోమవారం మండల తాసిల్దార్లు దేవదాసు,పరమేష్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17,200 మంది రేషన్ డీలర్లుపని చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు ఏప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు ఐదు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం అత్యంత పారదర్శకంగా పంపిణీ చేశామన్నారు.ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని వాపోయారు. ఏ నెల కమిషన్ ఆ నెలలోనే డీలర్ ఖాతాలో జమ చేయాలని అన్నారు.కమిషన్ రాక రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దయచేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని, డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని జిన్నారం, గుమ్మడిదల మండల డీలర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం, గుమ్మడిదల మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణం లో గణపతి నవరాత్రులను నిర్వహించుకోవాలి

- బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం,ఆగస్టు 25,(సమయం న్యూస్) :** కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే గణపతి నవరాత్రులను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి సూచించారు. సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో కేబీఆర్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో సోమవారం స్థానికులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సీఐ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విచ్చేసి సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. నాణ్యమైన పరికరాలు వాడి ఆ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ చేయాలని తెలిపారు. అల్లారం మున్సిపల్ రెవెన్యూ అధికారి నర్సింహులు మాట్లాడుతూ నిమజ్జనానికి మునిసిపల్ శాఖ తరపున అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని ఎలాంటి అసౌకర్యాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. బొల్లారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండపాల వద్ద ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్లు దశరథ, కృష్ణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, స్థానిక నాయకులు శేషారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ పరిధిలోని వినాయక కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం

- సమాచార పౌర సంభంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక



**హైదరాబాద్, ఆగస్టు 25:( సమయం న్యూస్).** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమీషనర్ సి. హెచ్.ప్రియాంకకోరారు.సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, %జ×జు% రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

- దోమల ద్వారా నే డెంగ్యు,మలేరియా,విష జ్వరాలు వ్యాప్తి
- ప్రజలు ఇంటి పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి:
- ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా జాగ్రత్త లు తీసుకోవాలి
- కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్ నగర్ ఆగస్టు25( సమయం న్యూస్). :** పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి అనంతరం సీజనల్ వ్యాధులు వ్యాప్తి,ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు

పంచాయతీ రాజ్, మున్సిపల్శాఖలు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పారిశుధ్య చర్యలు,ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా ఇండ్లల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు లార్వా వృద్ధి చెంది దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా, మెదడు వాపు,చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు.ఇంటి చుట్టూ ఫ్రెష్ వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు లార్వా వృద్ధి చెంది ఈ దోమల కాటు ద్వారా డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాపిస్తుందని అన్నారు.పగటి పూట దోమ కాటు ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందని అన్నారుదోమలు పెరగకుండా క్రింది సూచనలు పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారుప్రజలు తమ ఇంటిలో పక్షులు నీరు తాగేందుకు వాడే నీటి తొట్లు,బకెట్ లు,సాసర్లు,పాత టైర్లు,కొబ్బరి చిప్పలు, వాటర్ కూలర్ లుఫ్లోర్ టైల్స్ లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరగడానికి అవకాశం ఉందని అన్నారు.నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారుచెత్త డబ్బాలు కూడా ఖాళీ చేసి శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఇంటిలోకిఎటువంటి చిన్న స్పేస్ ఉన్నా దోమలు ప్రవేశిస్తాయని,ఇంటి తలుపులు,కిటికీలు సాయంత్రం మూసి ఉంచాలని,దోమ తెరలు వాడాలని,మెష్ డోర్ లు తలుపులు,కిటికీలకు బిగించుకోవాలని సూచించారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా,విష జ్వరాలు, బోద కాలు వ్యాపిస్తాయని అన్నారు.దోమల కాటు గురి కాకుండా ఫుల్ స్లీవ్ షర్ట్ ధరించడం, బాడీకి ఒడో మాస్ క్రీం రాయడం,హిట్ స్ప్రే చేయడం,దోమల నివారణ లిక్విడ్ వాడడం చేయాలని అన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని,పరిసరాలు,నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు.నీరు నిల్వ వలన నీటిలో దోమలు గుడ్లు పెట్టే లార్వా ,దోమ పెరిగేందుకు వారం రోజులు పడుతుందని అన్నారు.అందుకే దోమలు నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని అన్నారుసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా.శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు

## కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరింప చేయాలి

- జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25:( సమయం న్యూస్ )** రోజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరింప చేయాలని జిల్లా కలెక్టర్ జీతేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఆయనలక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషాగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు.తదనంతరం చేపల పెంపక యూనిట్ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు.జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.పైలట్ ప్రాజెక్ట్గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు. నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్ను నిర్వహిస్తున్న మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు మరియు సిసిలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు25:(సమయం న్యూస్)** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తు పై చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం ,ఆగస్టు 25 :( సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తులను పరిశీలించి , తగు చర్య నిమిత్తం డి సెక్షన్ కి పంపించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్‌వెస్లీతో పాటు, సీపీఎం నాయకుల అరెస్టును ఖండించండి

**అనాజ్‌పూర్ రైతులకు పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలి**



**హైదరాబాద్ ఆగస్టు25( సమయం న్యూస్) :** అనాజ్‌పూర్ భూపోరాటం సందర్భంగా ఈ రోజు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ నర్సింహా, రైతుసంఘం జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డిని మరియు సంబంధిత రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ దుశ్చర్యను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు అయినవారిని తక్షణమే విడుదల చేసి, బాధిత రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి, ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ రెవెన్యూ సర్వేనంబర్లు 274, 275, 276, 277, 278 మరియు 281లో 125 ఎకరాల సీలింగ్ భూమిని 125 మంది పేదలకు 1991 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసి, సర్టిఫికేట్లు, పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసింది. అట్టి భూములను నాటి నుండి నేటి వరకు ఈ రైతులు సాగు చేసుకుంటున్నారు. కానీ ధరణి పోర్టల్ ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయలేదు. ధరణి పాసుపుస్తకం ఇవ్వలేదు. దీంతో రైతు భరోసా, రైతుబీమా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, బ్యాంకులోన్లు రాక ఈ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమకు కొత్త పాసుపుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని బాధిత రైతులు గత ఎనిమిదేళ్ళుగా అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దారును కలిసినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) అబ్దుల్లాపూర్‌మెట్టు మండల కమిటీ బాధిత రైతులకు అండగా నిలబడిరది. ఈ రోజు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, బాధిత రైతులు భూమి దగ్గరకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని వారిని అక్రమంగా అరెస్టులు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని, తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని బాధిత రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

# అగర్వాల్ సమాజ్ సభ్యత్వ నమోదు కోసం వెబ్‌సైట్ శిక్షణ



**హైదరాబాద్ ఆగస్టు25( సమయం న్యూస్). :** అగర్వాల్ సమాజ్ తెలంగాణ సభ్యత్వ నమోదు ప్రచారం, వెబ్‌సైట్ శిక్షణకు సంబంధించి 5 జోన్‌ల సమన్వయకర్తలు, వివిధ శాఖల ఆఫీస్ బేరర్‌లతో రాఘవ రతన్ టవర్‌లోని అగర్వాల్ సమాజ్ మీటింగ్ హాల్‌లో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్ని శాఖల ఆఫీస్ బేరర్‌లను సభ్యత్వ ప్రచారంతో అనుసంధానించడం అగర్వాల్ సమాజ్ తెలంగాణ యాప్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించడం. తొలుత అగ్రసేన్ జీ మహారాజ్ పూజార్చనలతో సభను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మొదటి సెషన్‌లో ఈస్ట్ జోన్ సమన్వయకర్త మహేంద్ర అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, రెండవ సెషన్‌లో వెస్ట్ జోన్ సమన్వయకర్త ముకుంద్‌లాల్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, మూడవ సెషన్‌లో నార్త్ జోన్ సమన్వయకర్త దినేష్ అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, నాల్గవ సెషన్‌లో సౌత్ జోన్ సమన్వయకర్త టి. సునీల్ కుమార్ , ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు, ఐదవ సెషన్‌లో సెంట్రల్ జోన్ సమన్వయకర్త డి.పి. అగర్వాల్, ఆ జోన్‌లోని శాఖల ఆఫీస్ బేరర్‌లకు సమాచారం అందించారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు సంజయ్ పసారి, రామావతార్ గుప్తా, వినయ్ అగర్వాల్, ఐటీ సెల్ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్ కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియా వెబ్‌సైట్ గురించి అందరికీ వివరంగా తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 180 మంది సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఐటీ కమిటీ చైర్మన్ రితేష్ అగర్వాల్, వైస్ చైర్మన్ ప్రేమ్ అగర్వాల్, రాజ్‌కుమార్ అగర్వాల్, ఆశిష్ దోచానియాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదు జోన్‌ల సమన్వయకర్తలు ప్రచారాన్ని వేగవంతం చేసి, జయంతి ఉత్సవాల నాటికి 25 000 మంది సభ్యులను సమాజంలో చేర్చుకోవాలనే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

## పర్యావరణహితంగా మట్టి విగ్రహాలను పూజించండి

**- గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ వెంకటరామయ్య**



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 25 (సమయం న్యూస్) :** పర్యావరణహితంగా మట్టి విగ్రహాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించాలని గట్టపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ వారి అనుమతులతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు విద్యుత్ శాఖ వారితో సంప్రదించి అధికారికంగా విద్యుత్ కలెక్షన్ పొందాలని తెలిపారు అగ్ని ప్రమాదాలు జరగకుండా డ్రమ్ములలో నీళ్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు సౌండ్ పొల్యూషన్ లేకుండా భక్తి పాటలతో ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు మున్సిపల్ నుండి పారి సత్యమునకు సంబంధించి వీధిలైట్లు బ్లీచింగ్ పౌడర్ పూజా కార్యక్రమాల అనంతరం వచ్చినటువంటి పూలు, మిగతా చెత్త ను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా డ్రమ్ములను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం మున్సిపల్ ట్రాక్టర్లకు అందజేయాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమాలను కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, వినాయక మండప నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

- జిన్నారం జంగంపేట రైతులకు న్యాయం చేయాలని
- మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత
- జిల్లా బిజెపి అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ధర్నా



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 25(సమయం న్యూస్) :** జిన్నారం, జంగంపేట రైతులను మోసం చేసింది బిఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులేనని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన జిన్నారం లో తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు. జిన్నారం, జంగంపేట రైతులకు న్యాయం చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ పోరాటం మొదలుపెట్టిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిన్నారం, జంగంపేట రైతుల తరపున ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె అన్నారు. రైతులను మోసం చేస్తుంది. బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీలోని విమర్శించారు. జిన్నారం సర్వే నంబరు ఒకటి జంగం పేట సర్వే నెంబర్ 376 లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దౌర్జన్యంగా రైతుల దగ్గర నుండి సంతకాలు సేకరించి భూములు లాక్కున్నారని ఆరోపించారు ఎకరాకు 600 గజాల స్థలాన్ని హెచ్ఎండిఏ లేఅవుట్ చేసి ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని ఆమె తెలిపారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మా పార్టీ అధికారంలోకి వస్తే రైతుల భూములు తిరిగి ఇస్తామని మీకు న్యాయం చేస్తామని చెప్పి ఈరోజు ముఖం చాటిస్తున్నారని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి తెలిపారు. రైతులను మభ్యపెట్టి దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు జిన్నారం రైతులను ఎందుకు మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశ్ పాండే, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, రాజిరెడ్డి, సుధాకర్, అశోక్, రాజు, రమన్ సింగ్, సతీష్, కుమ్మరి కృష్ణ ,వెంకటేష్, వీరేష్, లక్ష్మణ్, రాము, ఎల్లేష్ యాదవ్, దుబ్బ శ్రీనివాస్ , పద్మారావు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారు.

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ఆగస్టు25( సమయం న్యూస్) :** సోమవారం కోహన్స్ స్వచ్ఛంద సంస్థ 12 లక్షల రూపాయల విలువ చేసే 276 డ్యూయల్ డెస్క్ బెంచీలను చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు కళాశాల కు వితరణ ఇవ్వగా ,ఆ కార్యక్రమానికి. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటారని, అందరికన్నా చురుకుగా, బాధ్యతగా వ్యవహరిస్తారని, ఉదయం లేచిన దగ్గర్నుంచి మొదలు రాత్రి పడుకునే వరకు వారే తమ బాధ్యతలను స్వీకరిస్తారని అన్నారు. అందువల్ల భవిష్యత్తులో వీరు ఉన్నత స్థానంలో నిలుస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. చివ్వేముల రెసిడెన్షియల్ పాఠశాలకు గత సంవత్సరం చిన్నచిన్న మరమ్మతులు చేయించడం జరిగిందని, ప్రస్తుతం టాయిలెట్స్ పైప్లైన్ నిర్మాణం ఇతర మరమతులకై రాష్ట్ర ప్రభుత్వం కోటి 16 లక్షలు రూపాయలను మంజూరు చేసిందని, టెక్నికల్ అనుమతి వచ్చిన వెంటనే పనులను ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ ను, ఆర్ సి ఓలను ఆదేశించారు. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న విద్యార్థుల కోరిక మేరకు ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్సిఓను ఆదేశించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ చివ్వేముల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను రాష్ట్ర స్థాయిలో మోడల్ గా నిలపాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి సూర్యాపేట జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. కోహన్స్ సంస్థ 12 లక్షల రూపాయలతో 276 డ్యూయల్ డెస్క్ బెంచీలు ఇవ్వడం పట్ల ఆయన వారిని అభినందించారు. పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అడిగిన వెంటనే టాయిలెట్ అవుట్ లెట్ పైపులైను కు సుధాకర్ పివిసి సంస్థ 2 లక్షల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. పాఠశాలలో త్వరలోనే ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కానుందని, అలాగే స్ప్రెడ్ ఇండియా సహకారంతో త్వరలోనే పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రెడ్ ఇండియా ఫౌండర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ సి ఓ విద్యా రాణి, మాజీ కౌన్సిలర్, పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నార

# సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్,
- బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ఆగస్టు 25:( సమయం న్యూస్). :** చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామని అన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో (మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్) 44 గ్రామాలలో గల 6921 మంది పింఛను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాల పల్లి ఆగస్టు25( సమయం న్యూస్.).:** సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి గణపతులను, మట్టి పతులు పూజించాలన్న వాల్ పోస్టర్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగకు 4 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఎ ఈ సుభాష్ నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్లు వెంటనే విడుదల చేయాలి

- రెవెన్యూ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన మండల డీలర్‌లు



**వెల్దుర్తి ఆగస్టు 25, (సమయం న్యూస్):** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రేషన్ డీలర్లు తమ సమస్యలపై సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తమకు రావలసిన ఐదు నెలల రేషన్ కమిషన్ నిధులు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమకు రావలసిన ఐదు నెలల కమిషన్ నిధులు విడుదల చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ కు రేషన్ డీలర్లు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డీలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు శేకులు, మహేష్ గౌడ్, రాజేందర్, పరమేష్, పాల్గొన్నారు.

# కాజీపేట దర్గాను దర్శించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండఆగస్ట్25( సమయం న్యూస్):** కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. సయ్యద్ అఫ్జల్ బియభాని దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు దర్శించుకున్నారు. దర్గాలో పలువురు ముస్లిం పెద్దలతో కలిసి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, పలువురు ముస్లిం పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీమిండియా ముందున్న కొత్త టార్గెట్

# ఆసియా కప్ 2025




## కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్

భారత క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైట్ బాల్ మ్యాచ్‌లలో అతని రికార్డు బాగుంది. టెస్ట్ సిరీస్‌లో అయితే మిశ్రమ ఫలితాలు వస్తున్నాయన్న కారణంగా కొన్ని రోజుల కిందట ట్రోలింగ్ బాధితుడిగా మారాడు. టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ ఆసియా దేశాలు పాల్గొనే టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటాలని భారత జట్టు భావిస్తోంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుండటం మనకు కలిసి రానుంది. హెడ్ కోచ్ గంభీర్‌కు కేవలం 15 నెలల్లో టీమ్ ఇండియాకు రెండో ట్రోఫీని గెలిపించే అవకాశం వచ్చింది. ఇంతకు ముందు, గంభీర్ హెడ్ కోచ్‌గా భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు ద్రావిడ్ కోచ్‌గా 2024 టీ20 ప్రపంచ కప్ భారత్ నెగ్గింది. టీ20లలో కోచ్ గంభీర్ కోచింగ్ రికార్డు ఎలా ఉందో చూడండి. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జట్టు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు ఆడగా.. వాటిలో 11 సార్లు విజయం సాధించింది. కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్ అనిపించుకున్నాడు. తమ్ గంభీర్ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిసారిగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో భారత కోచ్ పదవిని చేపట్టాడు, అంతకుముందు జింబాబ్వే పర్యటనలో లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా ఉన్నాడు. గంభీర్ కోచ్‌గా 13 మ్యాచ్‌లలో టీమిండియా కేవలం దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో మాత్రమే ఓటమిపాలైంది. గంభీర్ కోచ్ అయ్యాక సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టీ20లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. తాజాగా గంభీర్ కోచ్‌గా భారత్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్ టోర్నమెంట్‌లలో భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ 13 మ్యాచ్‌లలో 44.07 సగటుతో 573 పరుగులు చేయగా.. ఇందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో గంభీర్ ఎప్పుడూ ఆడలేదు. గంభీర్ చివరగా 2012లో ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఏడాది తరువాత శుభ్‌మన్ గిల్ జట్టులోకి వచ్చాడు. కానీ రెగ్యూలర్ గా టీ20లు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌ను సెలక్ట్ చేయకపోవడంపై ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం, ఆసియాప్ కప్ లోనూ మొండిచేయి చూపించడంతో పలువురు మాజీ క్రికెటర్లు అయ్యర్‌కు మద్దతు తెలిపారు.

### ఆసియా కప్ 2025లో పటిష్టంగా భారత్ బ్యాటింగ్

టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉ ంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు. శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

### ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన జట్టు..

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్) శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్

---

టీమ్‌ఇండియా జెర్సీ స్పాన్సర్‌షిప్ నుంచి

# డ్రీమ్ 11 ఔట్

### టీమ్‌ఇండియా కొత్త స్పాన్సర్‌గా ఎవరు?... త్వరలోనే టెండర్లు పిలువనున్న బీసీసీఐ




భారత ప్రభుత్వం రీసెంట్‌గా నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు చట్టం తీసుకొచ్చింది. అయితే ఇది క్రికెట్‌పైనా ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ప్రస్తుతం టీమ్‌ఇండియాకు జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో టీమ్‌ఇండియా కొత్త స్పాన్సర్‌ను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో రెండు వారాల్లో ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో డ్రీమ్ 11 ఒప్పదం నుంచి తప్పుకుంటే, ఈ గ్యాప్‌లోనే బీసీసీఐ కొత్త స్పాన్సర్‌ను నియమించుకోవాల్సి ఉంటుంది. ఆసియా కప్‌లో కొత్త స్పాన్సర్ పేరునే జెర్సీపై ముద్రించాల్సి ఉంటుంది. అందుకే ఈ గ్యాప్‌లోనే కొత్త స్పాన్సర్లకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది. అయితే టైమ్ తక్కువగా ఉన్నందున, ఆసియా కప్‌లోపు నయా స్పాన్సర్ దొరక్కపోతే, భారత్ స్పాన్సరర్ లేకుండానే ఆడే అవకాశం ఉంది. కానీ, దాదాపు టీమ్‌ఇండియాకు అలాంటి పరిస్థితి ఏర్పాడే ఛాన్స్‌లు చాలా తక్కువ. ఎందుకంటే భారత్‌కు స్పాన్సర్షిప్ అనగానే దేశంలోని పెద్ద పెద్ద కంపెనీలు బిడ్డింగ్ వేసేందుకు క్యూ కడతాయి. అందుకే అటు బీసీసీఐ కూడా త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు తెలుస్తోంది. డ్రీమ్ 11 స్థానాన్ని భర్తీ చేసేందుకు దేశంలోని పలు బడా కంపెనీలు ఆసక్తి చూపించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ కంపెనీలు, FMCG రంగాలు టీమ్‌ఇండియా స్పాన్సర్‌షిప్ తీసుకునేందుకు ఆసక్తి చూపించవచ్చు. జెరోధా, ఏంజెల్ వన్, గ్రో వంటి ఫిన్‌టెక్ సంస్థలు కూడా తమ వ్యాపారన్ని విస్తరించుకునేందుకు స్పాన్సర్‌షిప్ రేసులోకి రావొచ్చు. వీటితోపాటు ఇక దిగ్గజ సంస్థలు రిలయన్స్, అదానీ గ్రూప్‌లు కూడా బిడ్డింగ్ రేస్‌లో పాల్గొనే ఛాన్స్ ఉంది. డ్రీమ్ 11 నిష్క్రమణను వారు ఓ అవకాశంగా ఉపయోగించుకోవచ్చు. అలాగే ఈ సంస్థలు ఇప్పటికే ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ లీగ్?ల్లో పెట్టుబడులు సైతం పెట్టాయి. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తమ బ్రాండ్ పేరు వినిపించేలా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. కాగా, టాటా గ్రూప్ సంస్థ ఐపీఎల్‌కు మెయిన్ స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోంది. అయితే ఈ స్పాన్సర్‌షిప్ డీల్?పై బీసీసీఐ నుంచి ఇప్పటిదాకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, భారత పార్లమెంట్ చేసిన చట్టాలకు కట్టుబడి ఉంటామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే డ్రీమ్ 11 స్థానంలో కొత్త స్పాన్సర్ వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ, ఇంకా దీనిపై అఫీషియల్ అనౌన్స్?మెంట్ రావాల్సి ఉంది.

## టీమిండియాకు కొత్త స్పాన్సర్ టయోటా మోటార్స్!?

### టీమిండియా స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపిస్తున్న టయోటా

ఆసియా కప్ 2025 ప్రారంభానికి కొన్ని వారాల ముందు, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుకు ఒక పెద్ద సమస్య ఎదురైంది. ఆన్‌లైన్ గేమింగ్ చట్టం కారణంగా, టీమిండియా ప్రస్తుత మెయిన్ స్పాన్సర్ అయిన డ్రీమ్11 ఒప్పందం నుంచి తప్పుకుంది. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. డ్రీమ్11తో ఉన్న ఒప్పందాన్ని మధ్యలోనే రద్దు చేసుకున్నామని, ఇకపై ఇలాంటి కంపెనీలతో స్పాన్సర్‌షిప్ చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ఆసియా కప్‌కు ముందు కొత్త స్పాన్సర్‌ను ఎంపిక చేసుకోవాల్సిన సవాల్‌ను బీసీసీఐ ఎదుర్కొంటోంది. ఈ విషయంలో రూ.65 వేల కోట్లకు పైగా సంపాదించే ఒక పెద్ద కంపెనీ పేరు తెరపైకి వచ్చింది. భారత జట్టు ఆసియా కప్‌లో ఎలాంటి స్పాన్సర్ పేరు లేకుండా ఆడాల్సి రావచ్చు. అయితే, ఈ సమయంలో ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టయోటా టీమిండియా స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపింది. ఒక రిపోర్ట్ ప్రకారం.. జపాన్‌కు చెందిన ప్రసిద్ధ కార్ల కంపెనీ టయోటా, భారత జట్టుకు టైటిల్ స్పాన్సర్‌గా మారాలని కోరుకుంటోంది. ఈ కంపెనీ భారత్‌లో టయోటా కిర్లోస్కర్ జాయింట్ వెంచర్ కింద పనిచేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో, ఇది రూ.56,500 కోట్లకు పైగా ఆదాయం సాధించింది. టయోటా వంటి ఇంత పెద్ద కంపెనీ స్పాన్సర్‌షిప్‌పై ఆసక్తి చూపడం బీసీసీఐకి ఒక గొప్ప అవకాశం. ఇటీవల టయోటా మోటార్స్ ఇంగ్లాండ్ క్రికెట్ జట్టుకు టైటిల్ స్పాన్సర్‌గా మారింది. అంతకుముందు ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుతో కూడా వారికి అనుబంధం ఉంది. నివేదిక ప్రకారం, టయోటాతో పాటు ఒక ఫైనాన్షియల్ టెక్నాలజీ (ఫిన్-టెక్) కంపెనీ కూడా టీమిండియాతో భాగస్వామ్యం కావాలని చూస్తోంది. అయితే, ఈ కంపెనీ పేరు ఇంకా బయటకు రాలేదు. ఇప్పుడు బీసీసీఐ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంటుందో తెలియాలంటే వేచి చూడాల్సిందే. అయితే, ఆసియా కప్‌లో స్పాన్సర్ లేకుండా ఆడకుండా ఉండాలంటే బీసీసీఐ వీలైనంత త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

---

# ఆ నలుగురి బౌలింగ్ చాలా కఠినంగా అనిపించేది

**నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు**

**ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి**

**అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను**

**టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా**




టీమిండియా టెస్ట్ స్పెషలిస్ట్, నయా వాల్ చతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల భారత క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆదివారం ప్రకటించాడు. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పుజారా 103 టెస్ట్‌లు ఆడి 43 సగటుతో 7,195 పరుగులు చేశాడు. ఇందులో మూడు డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 278 మ్యాచ్‌లు ఆడిన పుజారా 51 సగటుతో 21,301 పరుగుల చేశాడు. ఇందులో 68 సెంచరీలతో పాటు 81 హాఫ్ సెంచరీలు ఉ న్నాయి. ఐపీఎల్‌లో ఆర్‌సీబీ, పంజాబ్, సీఎస్‌కేకు ప్రాతినిధ్యం వహించాడు. ఆర్‌సీబీ, పంజాబ్ తరపున 22 ఇన్నింగ్స్‌ల్లో 390 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా నెంబర్ 3 బ్యాటర్‌గా అనేక రికార్డ్స్ సృష్టించాడు. 2023లో భారత జట్టుకు దూరమైన పుజారా.. మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేదు. ఈ సమయంలో భారత నెంబర్ 3 ఆటగాడిగా అనేక మంది ఆడినా.. ఎవరూ నిలకడగా రాణించలేకపోయారు. ఇదే పుజారా విలువ ఏంటో తెలియజేస్తోంది. టీమిండియా నయా వాల్‌గా జిడ్డు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్ల సహనాన్ని పరీక్షించిన పుజారా.. తాను బాగా ఇబ్బంది పడిన బౌలర్ల పేర్లను తాజాగా వెల్లడించాడు. సౌతాఫ్రికా దిగ్గజ పేసర్లు డేల్ స్టెయిన్, మోర్నీ మోర్కెల్‌తో పాటు ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్, ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్ తనకు చాలా కఠినంగా అనిపించేదని పుజారా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. 'నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్లు .. డేల్ స్టెయిన్, మోర్నీ మెర్కెల్, జేమ్స్ అండర్సన్, ప్యాట్ కమిన్స్.'అని పుజారా చెప్పుకొచ్చాడు. తనకు నచ్చిన అత్యుత్తమ కెప్టెన్ ఎవరు అని ప్రశ్నించగా సమాధానం చెప్పేందుకు నిరాకరించాడు. 'అత్యుత్తమ కెప్టెన్ ఎవరా అని ఒకరి పేరు చెప్పడం కష్టం. ధోనీ భాయ్ సారథ్యంలో నేను నా కెరీర్ ప్రారంభించాను. విరాట్ కోహ్లీ, రోహిత్ సారథ్యంలోనూ ఆడాను. ఐపీఎల్‌లో సౌరవ్ గంగూలీ సారథ్యంలో ఆడే అవకాశం కూడా దక్కింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2020-21లో అజింక్య రహానే సారథ్యంలో కూడా ఆడాను. ప్రతీ కెప్టెన్‌కు వారి సొంత బలాలు ఉన్నాయి. అందరి సారథ్యాన్ని నేను ఆస్వాదించాను.'అని పుజారా చెప్పుకొచ్చాడు.

---

# జకోవిచ్, సబలెంకా శుభారంభం


**పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ లో జకోవిచ్ విన్**

**సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు**

**రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా**

**తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్**

**బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం**



ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్డాతో తలపడనున్నాడు. మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ డేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెంగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షి బ హా రా ( జ పా న్ )పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మ-రోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది.




# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్  నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు.

సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# వార్-2కు భారీ నష్టాలు తప్పవా? కాస్ట్లీ మిస్ ఫైర్ ఇదేనా?




టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రీసెంట్ గా వార్-2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఆ సినిమాతోనే బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్, క్రేజీ బ్యూటీ కియారా అద్వానీ లీడ్ రోల్స్ లో నటించగా.. అనిల్ కపూర్, అశుతోష్ రాణా ముఖ్య పాత్రల్లో నటించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన వార్-2ను యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మాత ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మించారు. యష్ రాజ్ స్పై యూనివర్స్ లో భాగంగా 2019లో వచ్చిన వార్ చిత్రానికి సీక్వెల్ గా రూ.400 కోట్లతో రూపొందించినట్లు సమాచారం. ఆగస్టు 14వ తేదీన గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా సినిమాను రిలీజ్ చేశారు.  అయితే రిలీజ్ కు ముందు క్రియేట్ చేసిన అంచనాలను మాత్రం సినిమా మాత్రం అందుకోలేకపోయింది. అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే జరిగినా.. మొదటి రెండు రోజులు సాలిడ్ వసూళ్లను రాబట్టింది. ఆ తర్వాత కలెక్షన్స్ మాత్రం పడిపోయాయని చెప్పాలి. దీంతో సినిమాకు భారీ నష్టాలు వచ్చినట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వార్-2 మూవీ ఫస్ట్ వీకెండ్ కల్లా రూ.174 కోట్లు సాధించింది. ఆ తర్వాత తొలి సోమవారం నాటికి వసూళ్లు పడిపోయాయి. కలెక్షన్లు సింగిల్ డిజిట్ లకు పరిమితమయ్యాయి. ఇప్పుడు రెండో ఆదివారం నాటికి రూ.6.5 కోట్లకు వసూళ్లు పడిపోయినట్లు ట్రేడ్ పండితులు స్కాక్నిల్క్ ఇటీవల అంచనా వేయగా, ఇప్పుడు వైరల్ గా మారింది.  ఇండియన్ బాక్సాఫీస్ వద్ద వార్-2 రూ.221 కోట్లను వసూలు చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లు దాటిందని సమాచారం. దీంతో బ్రేక్ ఈవెన్ టార్గెట్ కు సినిమా చాలా దూరంలో ఉంది. అంత ఈజీగా వసూలైనట్లు కనిపించడం లేదు. వార్ మూవీతో పోల్చుకుంటే పరిస్థితి దారుణంగా ఉందనే చెప్పాలి. రూ.150 కోట్లతో నిర్మించిన వార్ మూవీ రూ.53 కోట్లతో ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా రూ.471 కోట్లు వసూలు చేసింది. భారీ లాభాలను తెచ్చిపెట్టింది. కానీ ఇప్పుడు వార్-2 లాభాలు కాదు.. నష్టాలు తెచ్చేలా ఉంది. %=ఖీ% స్పై యూనివర్స్ లో ఇప్పటివరకు అత్యంత కాస్ట్లీ మిస్ ఫైర్ మూవీగా వార్-2 నిలిచేలా కనిపిస్తుంది. మరి ఫుల్ రన్ లో ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్



కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ  ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# అందాల ఎల్లోరా శిల్పంలా...!

బాలీవుడ్‌లో ఎన్నో సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటించడంతో పాటు, పలు ప్రత్యేక పాటల్లో తన అందాలతో అలరించిన ముద్దుగుమ్మ నోరా ఫతేహి. హిందీ ప్రేక్షకులను మాత్రమే కాకుండా సౌత్‌లోనూ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి ఆధరణ, అభిమానం సొంతం చేసుకున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా నోరా ఫతేహి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఆకట్టుకుంది. నోరా ఫతేహి తాజాగా ఒక మ్యూజిక్ వీడియోలో నటించింది. ఆ వీడియో షూటింగ్ సందర్భంగా సెట్స్ లో తీసిన ఫోటోలు అంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ ఫోటోలను ముద్దుగుమ్మ షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది.

ఓహ్ మామా టెటెమా.. అంటూ సాగే పాటలో నోరా ఫతేహి అందంతో పాటు, డాన్స్ ప్రతిభ ను కనబర్చి కన్నుల విందు చేసింది. తక్కువ సమయంలోనే 20 మిలియన్ వ్యూస్‌ను దక్కించుకోవడం ద్వారా నోరా ఫతేహి క్రేజ్ ఏంటో చెప్పకనే చెప్పింది. కన్నుల విందు చేసే విధంగా ఉన్న ఈ పాటలో నోరా ఫతేహి విభిన్నమైన అల్ట్రా మోడ్రన్ డ్రస్‌లు వేయడంతో పాటు, స్కిన్ షో చేసింది. అందంతో పాటు, డాన్స్ కలగలిపిన ఈ పాటతో నోరా ఫతేహి ఒక్కసారిగా తనవైపు అందరి దృష్టిని తిప్పుకుంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. అయ-ంతే ఈసారి అంతకు మించి అన్నట్లుగా నోరా ఫతేహి ఆకట్టుకుంది. నడుము, నాభి అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న ఈ అమ్మడు నిజంగా ఎల్లోరా శిల్పం అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్, పరిణీతీ చోప్రా



ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ప్రకృతి హితమే పండగల పరమార్థం

- మట్టి వినాయక ప్రతిమల పంపిణీ
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, రామచంద్రాపురం, ఆగస్టు 25,(సమయం న్యూస్) :** హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండఆగస్ట్25( సమయం న్యూస్).:** ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలకు వైద్యులు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. హై రిస్క్ కేసులకు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకునే విధంగా, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేలా వైద్యులు సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో వెలుగులు

- అపోహలు వీడి నేత్రదానంకు ముందుకు రావాలి
- సదాశయ ఫౌండేషన్ సేవలు భేష్
- జిల్లా జడ్జి సునీత కుంచాల
- నేత్రదాన పక్షోత్సవాలు కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరణ



నేత్రదానంతో మన చూపు సజీవంగా ఉంటుందని, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం మహా పుణ్యకార్యమని పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల గారు అన్నారు. నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా, సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి పృథ్వీ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి, జిల్లా జడ్జి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వరకు నిర్వహించే నేత్రదాన పక్షోత్సవాల అవగాహన కల్పించే కరపత్రాలు, బ్యానర్లను జిల్లా జడ్జి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి గారు మాట్లాడుతూ... అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. పెద్దపల్లి జిల్లాలో నేత్రదానంపై అవగాహన పెరుగుతోందని, ఇందుకోసం సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. నేత్ర దానంతో చూపు సజీవంగా ఉంటుందని, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించే గొప్ప పుణ్యకార్యమని, అపోహలు, అనుమానాలు వీడి అందరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఓదెల, అబ్బిడిపల్లి గ్రామాల ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని, ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని మరిన్ని గ్రామాలు కూడా ముందుకు రావాలని కోరారు. సదాశయ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు నేత్ర, అవయవ దానాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందని, అందరూ అవగాహన తెచ్చుకొని చనిపోయిన తరువాత నేత్రాలను దానం చేసి, మరో ఇద్దరి దేహంలో ఆ కళ్ళతో సజీవంగా ఈ లోకాన్ని చూసే అదృష్టం పొందవచ్చని, మరో ఇద్దరు అంధులకు పునర్జన్మ ఇచ్చినవారవుతన్నారు. కోర్టులో త్వరలో నేత్రదానం, రక్తదానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్థామన్నారు. తలసేమియా బాధితులను ఆదుకోవడానికి, త్వరలోనే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ం% శ్రీమతి స్వప్న రాణి, ఏ ఓ రవీందర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ గారు,కోర్టు లైజన్ అధికారి కోటేశ్వర రావు గారు, ఫౌండేషన్ సభ్యులు భీమనపల్లి పృధ్వీ రాజ్ , శ్యాంప్రసాద్, అశోక్, మేన మహేందర్, బొడ్డుపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు

# కొడంగల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన శాస్త్రవేత్తలు




**కొడంగల్, ఆగస్టు 24 (సమయం న్యూస్):** కొడంగల్ మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రాజేశ్ మరియు మధుసేఖర్ పర్యటించారు.మండలంలోని రుద్రారం, నాగారం గ్రామాలలోని పత్తి పంటలపై దుష్ప్రభావం కలిగిన పరిస్థితులను పరిశీలించేందుకు డయాగ్నొస్టిక్ ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.ఈ సందర్భంగా, వారు పత్తి పంటలలో ఏర్పడిన వ్యాధులు మరియు తెగుళ్లను గమనించి, తగిన నియంత్రణ చర్యలను రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. తులసి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీపతి రెడ్డి, ఇస్సాక్ హెరాల్డ్, రైతులు వెంకటయ్య మరియు మరికొంతమంది పాల్గొన్నారు.ఈ విజిట్ ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు ఇవ్వబడినవల్ల వారు తగిన ప్రణాళికతో పంటను రక్షించుకునే అవకాశముంది.

# ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని యువ పారిశ్రామికవేత్తగా అయ్యాను

- విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన
- యువ పారిశ్రామికవేత్త నల్ల చెరువు రమేష్ గౌడ్



**వెల్దుర్తి ఆగస్టు 25, ( సమయం న్యూస్ ):** తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని పైకి వచ్చానని యూనివర్సల్ వాటర్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి నల్ల చెరువు రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2024- 25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ సాధించిన విద్యార్థులకు నగతు ప్రోత్సాకాలను అందజేశారు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని, కష్టపడి ఇష్టంతో చదువుకొని తన స్వశక్తితో అంచలు అంచలుగా పని చేసుకుంటూ ఎదిగానని తెలిపారు. అప్పట్లో చదువుకోవడానికి తమ తల్లిదండ్రుల వద్ద ఆర్థిక స్తోమత ఉండేది కాదని పనిచేసుకుంటూ కష్టపడి చదువుకోవడం తనకు తెలుసునని అందుకే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తనకు తోచినంత గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్రథమ 20000, ద్వితీయ 15000, తృతీయ 10,000, ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలకు అవసరమైన సామాగ్రినీ ఇప్పటికే సమకూర్చానని ఇంకా అవసరం ఉన్న అందిస్తానని తెలిపారు. నేను కోరుకున్నది ఒక్కటే మీరు కూడా మంచిగా చదువుకొని మన గ్రామానికి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను అని తను తెలిపారు. రమేష్ గౌడ్ సేవ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అలాగే ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సంవత్సరం ప్రథమ గుంటుకు భవాని ద్వితీయ చంద్ర వర్ధన్ తృతీయ శ్రీ చరణ్ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రమేష్ గౌడ్ నగదు ప్రోత్సాకాలను అందజేసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని
- కాలుష్య నియంత్రణ శాఖ పోస్టర్ లను ఆవిష్కటించిన కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు25( సమయం న్యూస్). :** కలెక్టరేట్ లో కలెక్టర్ చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన అధికారులుహనుమకొండ : వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు, కాలుష్యానికి గురవుతాయాని, అందుచేత కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల ప్రజల్ని చైతన్యపరిచే విధంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజిద్దాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల పంపిణి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ప్రారంబించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్



**హన్మకొండ ఆగస్టు25( సమయం న్యూస్).** :మార్చి-2025లో తిరుమల హ్యాచరీస్‌లో పనిచేసే మేకల శ్రీనివాస్‌కు ఒక నకిలీ నెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహితుడు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి, M/s. OM SAI TRADERS అకౌంట్ కు రూ. 1,68,00,000/- రూపాయలు పంపించేశారు. తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో Cr.No. 21/2025 కేసు నమోదు చేశారు.విచారణలో సంజీత్ కుమార్ సింగ్ ఏ పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయబడి, జైలు పంపించబడ్డాడు. అనంతరం కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చి, ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.అయితే, నిందితుడు 03-08-2025న హాజరు కాలేదు. దాంతో ACP సైబర్ క్రైమ్ శ్రీ గిరికుమార్ కల్కోట కోర్టులో మెమో వేశారు. కోర్టు 19-08-2025న నిందితుడిని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 24-08-2025న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, పరకాల సబ్ జైలుకు తరలించారు.బెయిల్ షరతులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు.ఈ సందర్భంలో TGCSB డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, IPS గారు ఏసీపీ గిరికుమార్ కల్కోట గారిని అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్



**మహబూబాద్ ఆగస్టు25( సమయం న్యూస్).:** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మట్టి గణపతి లను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, పోస్టర్ ఆవిష్కరించి, కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రజలకు మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ కోసంప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని, కాలుష్యం నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు,అందులో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతిల విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్ శ్రీకాంత్, డిఎం సప్లై కృష్ణవేణి, ఎస్ డబ్ల్యూ ఓ శివ భాస్కర్, పూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు 100 శాతం హాజరు ఉండాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

● మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శన

**మాన కొండూరు ఆగస్టు25( సమయం న్యూస్).:** ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మంది విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

మానకొండూర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల బాలికలు తయారు చేసిన మట్టి గణపతులను పరిశీలించి అభినందించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే తరగతిలో ఉపాధ్యాయుడు ఫిజికల్ సైన్స్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులనుఆదేశించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి హాజరు పెంచాలన్నారు.

**భవిత కేంద్రం సందర్శన ...** మానకొండూర్ లోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెలలో బోధిస్తున్న అంశాలు, సిలబస్ గురించి ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు, స్పీచ్ థెరపీ సేవలను క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు.తహసిల్దార్ విజయ్, ఎం ఈ ఓ మధుసూదనాచారి, ఎంపీడీవో వరలక్ష్మి, భవిత సెంటర్ ఇంచార్జి జ్యోతి, కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

# నగరంలో వరద నివారణకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చెయండి.

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ ఆగస్ట్ 25( సమయం న్యూస్). :** ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు అదిలాబాద్ పట్టణం లోని అర్బన్ లో జలమయమైన లోలెవల్ బ్రిడ్జి లు హై లెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి ఇరిగేషన్, ఆర్ అండ్ బి, మున్సిపల్ కమిషనర్ , వ్యవసాయ శాఖ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయం లో సమీక్ష నిర్వహించి ఆయా శాఖలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా లోలెవల్ బ్రిడ్జి లు దుర్గానగర్, కోజా కాలని, శుభాస్ నగర్ , తదితర ప్రాంతాల బ్రిడ్జి లను హై లెవెల్ బ్రిడ్జీలుగా రూపొందించడానికి శాశ్వత పరిష్కార మార్గం పై చర్చించారు.ఆయా శాఖలు క్షేత్ర స్థాయిలో నిర్వహించిన సర్వే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఇరిగేషన్ శాఖ R&B శాఖ కు పలు సూచనలు సలహాలు చేశారు.బఫర్ జోన్ పరిధిలోగా (9 మీటర్ల లోపు) ఉన్న నివాసాలకు నోటీసులు జారీ చేయాలని, నాలాల పై వాల్ లు, బాత్రూం నిర్మాణాలు చేసిన వారిని గుర్తించి, వారికి నోటీసులు ఇవ్వడం, R&B, MCH, ఇరిగేషన్, MRO అధికారులతో ప్రత్యేక బృందం గా ఏర్పడి చర్యలు చేపట్టాలని, నాలాల మీద అక్రమ నిర్మాణాలు, ఇరుకుగా మార్చిన ప్రదేశాలను పరిశీలించి నివేదిక అందించాలని, పై అంశాలపై సమీక్షించేందుకు సెప్టెంబర్ 10 వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం లో RDO స్రవంతి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెస్తాం

● చేనేతకు మంచి బ్రాండింగ్ కల్పిస్తాం

● ప్రతి కుటుంబం చేనేతను ఆదరించాలి

● మన చేనేతకు జాతీయ స్థాయిలో 10 అవార్డ్సు రావడం రాష్ట్రానికి గర్వకారణం

● సుచిత్ర ఎల్ల, చేనేత మరియు హస్తకళల అభివృద్ధికి గౌరవ సలహాదారు



**విజయ వాడ ఆగస్టు25( సమయం న్యూస్). :** ఇండియన్ హ్యాండ్ మేడ్ తో తయారైన చేనేత మరియు హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చేనేత, హస్తకళల అభివృద్ధికి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల తెలిపారు. "గాంధీ బునకర్ మేళా"ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %-% 2025) ను విజయవాడ శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో సోమవారం గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల, చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి, 8 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి లతో కలిసి ప్రారంభించారు. జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన %-% 2025 ను ప్రారంభించిన అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చేనేత వస్త్ర ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ ప్రాంతాలకు చెందిన స్టాల్స్ ను ఆసక్తిగా గమనించారు. అంతేకాకుండా ఒక్కో చీర తయారీకు ఎన్ని రోజులు పడుతుంది, ఎంత మంది చీర తయారీలో పాల్గొంటారు అని స్టాల్స్ నిర్వాకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్ల హాజరై మాట్లాడుతూ చేనేత మరియు హస్తకళల ప్రొడక్ట్స్ ను జాతీయ, అంతర్జాతీయంగా మార్కెట్ చేసేందుకు బాధ్యత తీసుకుని పనిచేస్తామన్నారు. మన వస్తువులకు బ్రాండింగ్ ఎలా చేయాలో వాటికి ఇంకా ఆదరణ ఎలా చేయాలో అనే విషయాలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. మన కళలను, ఆర్టిజన్స్ ను, హ్యాండీ క్రాఫ్ట్స్ ను అభివృద్ధి చేయటం మనందరి బాధ్యత అని అన్నారు. మన కుటుంబాలు చేనేతను ఆదరించేలా చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. హ్యాండ్ ల్యూమ్స్ ఒక జీవనోపాధి దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ క్రింద మన చేనేతకు 10 అవార్డ్స్ రావడం చేనేతకు గర్వకారణం అన్నారు. మొత్తం దేశంలో 30 అవార్డ్స్ లో మనకు 10 అవార్డులు రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఇందులో బాపట్ల జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు, రాష్ట్రంలో 9 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు.

చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖా రాణి మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను పెంచేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్స్ ను ఆగస్టు నెలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేతన్నలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మరియు దేశములోని ప్రముఖ చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి వినియోగదారులకు అందుబాటులో ఉంచే కార్యక్రమములో భాగంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 8 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, చేనేత మరియు జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ రాజారావు, డిప్యూటీ డైరెక్టర్ బి. నాగేశ్వరరావు, ఏడీలు హరికృష్ణ, వనజ, తదితరలు పాల్గొన్నారు.

**"గాంధీ బునకర్ మేళా" విశేషాలు (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన-2025): ..**"గాంధీ బునకర్ మేళా"ను (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన -2025) ప్రదర్శనలో దేశం మొత్తం మీద వివిధ రాష్ట్రాల నుంచి 100 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శనలో బీహార్, ఛత్తీస్గఢ్, హర్యానా, జమ్మూ %ధ% కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, ఝార□ండ్, గుజరాత్, ఢిల్లీ, హ్యాండిక్రాఫ్ట్స్ విభాగం లో 5, ఆంధ్ర రాష్ట్రం నుండి 45 చేనేత సంఘాలు పాల్గొననున్నాయి. ఈ వస్త్ర ప్రదర్శనలో అన్నిరకాల చేనేత ఉత్పత్తులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉంచబడును. కాటన్/సిల్క్ చీరలు, డ్రస్ మెటీరియల్స్, బెడ్షీట్లు, కలంకారి, జంథాని, కార్పెట్స్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులు ఈ మేళాలో ప్రదర్శన మరియు అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. కావున, మన విజయవాడ మరియు పరిసర ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత కార్మికులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది..

# జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా మహమ్మద్ ముజాహిద్



**ఖమ్మం, ఆగస్టు 25 : ( సమయం న్యూస్ )** జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా మహమ్మద్ ముజాహిద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు

- ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం, ఇతరులకు 40 శాతం సబ్సిడీపై అందజేత

-గుమ్మడిదల మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు

**పటాన్ చెరు, గుమ్మడిదల, ఆగస్టు 25,(సమయం న్యూస్) :**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాయితీలపై వ్యవసాయ పరికరాలను అందజేయడానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం పరిధిలోని సన్న చిన్న కారు రైతులకు ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50% సబ్సిడీ ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీగా కేటాయించిన యంత్ర పరికరాలు: చేతి పంపులు/బ్యాటరీ పంపులు -75, పవర్ స్ప్రేయర్/పంపులు-10, రోటవేటర్-04, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ -01, కల్టివేటర్/ఎంబి ఫ్లావ్ /కేజీ విల్ -06, పవర్ వీడర్-01, బ్రష్ కట్టర్-03, పవర్ టిల్లర్-03, మైజ్ షెల్లర్ -03 పరికరాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఆసక్తిగల అర్హులైన రైతులు దరఖాస్తు ఫారం, పట్టదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకు ఆర్సీసీ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నేల సారానికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరి, బ్యాంకు పుస్తకం తో రైతు వేదికలో ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోగలరని ఆయన తెలిపారు. దరఖాస్ గారు నేను ఇంటికా విధానం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని, ఇట్టి కమిటీకి కన్వీనర్ గా మండల వ్యవసాయ అధికారి ఉంటారని, మెంబర్లుగా తాసిల్దార్, ఎంపీడీవోలు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

● భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2500 నోటు పుస్తకాల పంపిణీ

● పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్



**పటాన్ చెరు, ఆగస్టు 25,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఫేస్ 1%ధ%2 లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ సహకారంతో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి ఆరు నోటు పుస్తకాల చొప్పున 2500 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదనంగా ఎనిమిది రైటింగ్ బోర్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను వివరించి అధ్యాపకుల కొరత ఉందని తెలుపగా వాటిని పరిష్కరించేందుకు పలువురు నాయకులు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుండి అధ్యాపకులు నియమించేవరకు టిఆర్ఎస్ యువ నాయకులు సాయిచరణ్ గౌడ్ ముగ్గురు ప్రైవేటు అధ్యాపకులను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఆదర్శ రెడ్డి ఒకరిని, మాజీ కౌన్సిలర్ ఉమేష్ ఒకరిని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. బిఆర్ఎస్వి అధ్యక్షులు చిన్నారెడ్డి ఫర్నిచర్ కోసం 50 వేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ దాతలు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలని, వారికి అవసరమైన వసతులు ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంఈఓ రాథోడ్ ,తెల్లాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఉమేష్, బాబ్జి, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, సాగర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి

### ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు: జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు25 :( సమయం న్యూస్ )**వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు.

అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప ప్రజలకు పెట్టడం ఏమీ లేదని



**కామారెడ్డి ఆగస్టు 25 (సమయం న్యూస్)**

రేవంత్ రెడ్డి ఒక చిల్లర ముఖ్యమంత్రి అని కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప ప్రజలకు పెట్టడం ఏమీ లేదని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు విజయభారతి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ లో చేరారు ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి బొంద పెట్టారని ఆరోపించారుసిద్దులగుట్ట సాక్షిగా చేసిన ప్రమాణాలు ఏం అయ్యాయని ఆయన నిలదీశారు నిజామాబాద్ జిల్లాలో ఇంకా రెండు లక్షల మంది రైతుల రుణమాఫీ జరగలేదని, ఒక్క ఆర్మూర్ నియోజకవర్గంలోనే 40 వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు రైతులకు రూ 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆసరా పెన్షన్లు పెంచి రూ 4 వేల చొప్పున ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారుఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ బుట్టదాఖలు అయిందని మండిపడ్డారు మహిళలకు రూ 2500 చొప్పున ఇస్తామని చెప్పిన మహాలక్ష్మి పథకాన్ని తుంగలో తొక్కారని వ్యాఖ్యానించారు విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు కళ్యాణలక్ష్మి ద్వారా ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారుడమ్మీ ముఖ్యమంత్రి రేవంత్ పై ప్రజలకు నమ్మకం లేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు యథేచ్ఛగా ల్యాండ్ శాండ్ వైన్ మైన్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు ఎక్కడ చూసినా నిరంకుశత్వం, నిర్బంధాలు, అణచివేతలు, అక్రమ కేసులు, అరెస్టులు మాత్రమే కనబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రజాపాలన కాదు ప్రతీకార పాలన నడుపుతోందని మండిపడ్డారు ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు హింసా రాజ్యమని దుయ్యబట్టారుకాంగ్రెస్, బీజేపీ నాయకులు తమ పార్టీలకు వీడ్కోలు పలికి కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ లో చేరుతున్నారని జీవన్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ చీకటి రోజులు పోయి కేసీఆర్ స్వర్ణయుగం మళ్లీ వస్తుందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, తాటికొండ రాజయ్య, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్ఎంబి రాజేశ్వర్, తుల ఉమ, రాజారామ్ యాదవ్, అరవింద్ మరియు ఆర్మూర్ నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలి

### - సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి

**కామారెడ్డి ఆగస్టు 23 (సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరుపుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి సూచించారు సోమవారం బాన్సువాడలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారుసబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఊరూరా కాలనీవారీగా ఏర్పాటయ్యే మండపాల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి అని మండపాల నిర్వాహకులు విద్యుత్ అలంకరణ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు రాత్రి వేళల్లో అనవసరంగా మైక్ల వాడకాన్ని నివారించాలని శబ్ద కాలుష్యం పర్యావరణ కాలుష్యం లేకుండా చూడాలని



సూచించారువివిధ శాఖల అధికారులకు సూచనలు

పోలీసు శాఖ ట్రాఫిక్ సమస్యలు రాకుండా సమన్వయం చేయాలని విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు భద్రతా చర్యలు పాటించాలన్నారు మున్సిపాలిటీ చెత్త సకాలంలో తొలగించి నిమజ్జన ఘాట్ల వద్ద శుభ్రత పాటించాలని ఆరోగ్య శాఖ దోమల బెడద నియంత్రణలో చర్యలు తీసుకోవాలని సూచించారుమండపాల నిర్వాహకుల నుండి సలహాలుఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు పోలీసు శాఖతో సమన్వయం చేస్తూ నిమజ్జన కార్యక్రమాలను సజావుగా పూర్తి చేస్తామని చెప్పారుఅన్ని మతాల ప్రతినిధుల సలహాలుపండుగలు ప్రతి ఒక్కరి ఆనందానికి కావాలని ఎవరికి ఇబ్బందులు కలగకుండా సహకరిస్తామని అన్ని మతాల ప్రతినిధులు తెలిపారు పరస్పర సహకారం ఉంటే పండుగలు విజయవంతంగా సాగుతాయని అభిప్రాయపడ్డారుఈ కార్యక్రమంలో డీఎస్పీ విఠల్ రెడ్డి సీఐలు అశోక్ తిరుపతయ్య మండపాల నిర్వాహకులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని మతాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే ప్రపంచంతో పోటీ పడగలం

### రాబోయే 50 ఏళ్ళను దృష్టిలో పెట్టుకొని విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ ఆగస్టు25( సమయం న్యూస్). :** విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రాలు దాటి ప్రపంచంతో పోటీ పడాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో ఓ ప్రైవేట్ సంస్థ విద్యారంగంపై రూపొందించిన కాఫీ టేబుల్ ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు. సామాజిక మార్పు, వెనుకబాటు తనాన్ని రూపుమాపాలన్న, సమ సమాజ స్థాపనకు విద్య ఒక్కటే మార్గం అని డిప్యూటీ సీఎం తెలిపారు. మన పూర్వీకులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని నేటి వరకు అనేకమంది ప్రధానులు, ముఖ్యమంత్రులు తీసుకువచ్చిన విద్యాసంస్థల మూలంగా ఈ దేశం వేగంగా అభివృద్ధి సాధించింది అన్నారు. ఐఐఐటి, %=జుజ%, యు జి సి ఆధ్వర్యంలో పలు యూనివర్సిటీల ఏర్పాటు మూలంగా మన తెలుగు వాళ్ళు ప్రముఖ కంపెనీలకు సీఈఓల స్థాయికి ఎదిగారని వివరించారు. వ్యక్తులు స్థాపించిన విద్యాసంస్థలు యూనివర్సిటీల స్థాయికి ఎదిగి అడ్వాన్సుడ్ టెక్నాలజీని బోధించే స్థాయికి చేరాయి అని తెలిపారు. మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ మారితేనే ప్రయోజనం అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ భావించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం అన్నారు. పరిశ్రమలకు పనికొచ్చేలా సిలబస్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం, వివిధ పరిశ్రమల అధిపతులు సూచించిన సిలబస్ ను వాటిలో ప్రవేశపెట్టామని తెలిపారు. పేదలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 25ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లు పెట్టుబడితో అసెంబ్లీ నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 104 యంగ్ ఇండియా పాఠశాలల నిర్మాణానికి జీవో జారీ చేశాం, పాఠాలు బోధించే సిబ్బంది కూడా అక్కడే ఉండేలా వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి 500 కోట్లతో భవన నిర్మాణాలు చేపడుతున్నామని, ఉస్మానియా యూనివర్సిటీలో కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, బీసీల నియామకం చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన విద్య, వైద్యంపై దృష్టి సారించాం అన్నారు. రాబోయే 50, వంద సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది, ప్రైవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ప్రవక్త మార్గం.. అనుసరణీయం

- సెప్టెంబర్25 వరకు 'ప్రవక్త జన్మదిన మాసోత్సవాలు'
- నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలు
- జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) నిర్వాహకులు




**కరీంనగర్, ఆగస్టు25( సమయం న్యూస్):** జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్)కరీంనగర్ ఆధ్వర్యంలో 'ప్రవక్త మహ్మద్(స) జన్మదినం', 'మిలాద్ఉన్‌నబీ'ని పురస్కరించుకొని, ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్25 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు మహ్మద్‌నయీముద్దీన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని మైత్రీ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్తమ సమాజం, సామాజిక రుగ్మత లను రూపుమాపడం, ఇహ-పరలోకాల సాఫల్యం కోసం ప్రవక్త మహ్మద్(స) బోధనలు ఎంతో దోహదపడుతాయని చెప్పారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) "అందరివాడు" అని, ఆయన కేవలం ఒక వర్గానికి కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా పంపబడ్డారని, ఆయన కరుణ, దయ అందరిపట్ల సమానంగా ఉంటాయని, ఆయన బోధనలు అన్ని వర్గాల ప్రజలకూ వర్తిస్తాయని, ఆయన దయాదృష్టి అంతరిక్షం నుండి భూమి వరకు, ఆదం నుండి ప్రళయం వరకు అందరిపట్ల సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన రహతుల్ ఆలమీన్ అని చెప్పారు. ప్రవక్త కేవలం ముస్లింలకే హితబోధ చేయలేదని, మానవులందరికీ ఆయన మార్గనిర్దేశం చేశారన్నారు. సమసమాజం ఆయన చేసిన కృషి అందరికీ అనుసరణీమన్నారు. ప్రవక్త బోధనలను సమాజంలో విస్తరింపజేసేందుకు జమాతే ఇస్లామీ హింద్‌విశేష కృషి చేస్తున్నదని అన్నారు. ప్రవక్త చరిత్ర, బోధనలు, సమాజం కోసం చేసిన కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు జేఐహెచ్‌ఆధ్వర్యంలో క్యాడర్ మీట్, వివిధ పాఠశాలలు, కాలేజీల్లో పోటీలు నిర్వహించడంతో పాటు 'చెడు నిర్మూలన' అనే అంశంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు నిర్ణయించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇసాఖ్ అలీ, కో కన్వీనరగ్ అమ్మర్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు.

